

## సెల్ ఫోన్ టార్చ్ లైట్‌తో వైద్యం


# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శుక్రవారం | 4 జూలై 2025 | ■ 13 పేజీలు


13






# జీవో 49పై.. ఏం చేద్దాం..!

## తర్జనబర్జన పడుతున్న సర్కారు

- హైదరాబాద్‌లో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో
- మంత్రులు, అధికారుల సమాలోచనలు
- మూడు రాష్ట్రాలను అనుసంధానం చేసే టైగర్ రిజర్వ్ అని స్థానిక ఆదివాసీల అనుమానం
- జీవో49లోనూ నాలుగు టైగర్ రిజర్వులను అనుసంధానం చేసే ప్రాంతంగా పేరు





■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి



పులుల సంరక్షణ కోసం కుమ్రంభీం కాంజర్వేషన్ రిజర్వ్ పేరిట కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో టైగర్ కారిడార్ ఏర్పాటు చేసే లక్ష్యంతో ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 49పై ఆదివాసీల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుండడంతో ప్రభుత్వం పునరాలోచనలో పడింది. గురువారం హైదరాబాద్‌లో రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ అధ్యక్షతన ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. సమావేశంలో ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి సీతక్క ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తో పాటు అటవీ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలో టైగర్ జోన్ కారిడార్ ఏర్పాటు, జీవో 49 రద్దు అంశంతో పాటు వివిధ అంశాలపై చర్చించారు. త్వరలో సీఎం రేవంత్ రెడ్డిని కలసి, ఓ కమిటీని ఏర్పాటు చేసి ఈ అంశం పై చర్చలు జరుపాలని నిర్ణయించారు. పులుల కాంజర్వేషన్ రిజర్వ్ ఏర్పాటు చేస్తే ఆదివాసీల భూములను ప్రభుత్వం తీసుకొనే పరిస్థితి లేదని అవి కేవలం అపోహలేనని చెబుతున్నప్పటికీ ఆదివాసీలు మాత్రం తమను అడవి నుంచి దూరం చేసే కుట్ర జరుగుతుందని ఆందోళన చెందుతున్నారు.

13



# జీవో రద్దు చేయాల్సిందే..!

- అటవీశాఖ అధికారులు పోడు భూముల్లో మొక్కలు నాటడం నిలిపివేయాలి
- ఆదివాసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానం

కుమ్రంభీమ్ కన్జర్వేషన్ రిజర్వ్ పేరిట కోసం తీసుకొచ్చిన జీవో 49ను రద్దు చేయాల్సిందేనని ఆదివాసీ సంఘాలు డిమాండ్ చేశాయి. గురువారం ఉట్నూర్‌లో వివిధ ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో కుమ్రంభీం కన్జర్వేషన్ రిజర్వ్ ఏర్పాటును సంఘాల నాయకులు వ్యతిరేకించారు. ఆదివాసులను అడవుల నుంచి దూరం చేసేందుకు జరుగుతున్న కుట్రగా అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం వెంటనే జీవో 49ను రద్దు చేసి, హరితహారం పేరిట పోడు భూముల్లో మొక్కలు నాటడాన్ని ఆపివేయాలని డిమాండ్ చేశారు. మంత్రి సీతక్కను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జీ మంత్రిగా కొనసాగించాలని, గిరిజన సంక్షేమ శాఖను సీతక్కకు అప్పగించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

### యూరియా కృత్రిమ కొరత
## సృష్టిస్తే కఠిన చర్యలు

ఆదిలాబాద్ జిల్లాలో డీఏపీ, యూరియా కొరత లేదని రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జైనథ్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్)ని గురువారం సందర్శించి, డీఏపీ, యూరియా పంపిణీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టాక్ రిజిస్టార్‌ను పరిశీలించారు.





# యూరియా కోసం తిప్పలు

- యూరియా తిప్పలేందయా..!
- రైతుల అవసరాలకు అందని ఎరువులు
- కేంద్రాల వద్ద బారులుదీరుతున్న రైతులు
- వ్యాపారుల తీరుతోనూ ఇబ్బందులు
- కృత్రిమ కొరతపై అనుమానాలు
- వర్షలతో ఎదుగుదల దశలో పంటలు
- ఏపుగా పెరిగిన మొక్కలు..

6

సరిపడా యూరియా బస్తాలు లభ్యం కాకపోవడంతో రైతులు ఆందోళనలు, నిరసనలు చేపడుతున్నారు. ఎకరానికి రెండు బస్తాల చొప్పున అందిస్తున్నారు. దీంతో అన్నదాతలు పీఏసీఎస్‌లు, హాకా కేంద్రాల వద్ద బారులుదీరుతున్నారు. రెండు, మూడు రోజులు వేచిచూసినా కొంతమందికి ఒక్క బస్తా అందడం లేదు. రెబ్బెన మండలంలోని పీఏసీఎస్‌కు ఇప్పటివరకు కేవలం మూడు లారీ లోడ్ల యూరియా సరఫరా కాగా.. ప్రతీ రైతుకు కేవలం రెండు బస్తాల చొప్పున పంపిణీ చేశారు. రెండోరోజు గురువారం ఆలస్యంగా పీఏసీఎస్ కార్యాలయాన్ని తెరిచారు. అధికారుల తీరును తప్పుపడుతూ రైతులు రాస్తారోకో చేపట్టారు.



### ఆ పంటల సాగు..
## అన్నదానం కోసమే

- వానల్‌పాడ్ భక్తుల సామూహిక నాట్లు
- 18 ఎకరాల్లో నాట్లు వేసిన 600 మంది
- కేదారేశ్వర ఆశ్రమవాసుల ఆదర్శం.

### విద్యార్థులకు..
## పురుగుల అన్నం

- బోథ్ ఎస్టీ హాస్టల్‌లో భోజనంలో పురుగులు..
- హాస్టల్ ఇన్‌చార్జీని అడిగితే విద్యార్థికి టీసీ ఇచ్చి ఇంటికి పంపిస్తానని బెదిరింపులు..





# నాణ్యమైన విద్య ప్రభుత్వ లక్ష్యం





- విద్యా రంగాన్ని బలోపేతం చేయడం ప్రభుత్వ లక్ష్యం
- యూరియాను బ్లాక్ చేస్తే కఠిక చర్యలు..
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, జూలై 3 (ప్రభాత సమాచారం)**
విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని జైపూర్ మండలం పౌనూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యాబోధన, మధ్యాహ్న భోజన సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీగోడ, వంటశాల ఇతర అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని, ఆహారం తయారీ సమయంలో నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలన్నారు. బడి బయట పిల్లలు, మధ్య బడి మానివేసిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లల ఎత్తు, బరువు, కొలతలు స్వయంగా పరిశీలించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, లబ్ధిదారులు చేపట్టిన నిర్మాణ దశలకు అనుగుణంగా బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. డి.సి.ఎం.ఎస్. ఫార్మర్ సర్వీస్ సెంటర్ను సందర్శించి ఎరువులు, విత్తనాల స్టాకు నిల్వలు, రిజిస్టర్లను పరిశీలించారు. కేంద్రంలో ఉన్న స్టాకు నిల్వలు, ధరల వివరాలను ప్రదర్శించాలని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని, రైతులు కొనుగోలు చేసే వాటికి సంబంధించి రశీదు తప్పనిసరిగా అందించాలని తెలిపారు. అనంతరం గంగిపెల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పైలెట్ ప్రాజెక్టులో నిర్మితమవుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండల కేంద్రంలోని తహశీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను సందర్శించి రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. రేషన్కార్డుల కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన లబ్దిదారులకు కార్డులు జారీ చేయాలని చేశారు. వివిధ రకాల భూ సమస్యలపై ప్రభుత్వం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి రికార్డులతో సరి చూసి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహశిల్దార్ వనజారెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. సత్యనారాయణ, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



### అనుమతి లేకుండా నిర్మాణాలు

## చేపడితే చర్యలు తప్పవు

### పంచాయతీ కార్యదర్శి అన్వర్ అలీ

**ముథోల్, జూలై 3 (ప్రభాత సమాచారం)**
గ్రామపంచాయతీ అనుమతి లేని నిర్మాణాలపై చట్ట పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని గ్రామ పంచాయతీ కార్యదర్శి అన్వర్ అలీ అన్నారు. గురువారం మండల కేంద్రమైన ముథోల్ లోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో నూతనంగా నిర్మాణాలు చేపడుతున్న వారు సరైన పత్రాలను అందజేసి అనుమతి కొరకు దరఖాస్తు చేయాలని సూచించారు. అనంతరం క్షేత్రస్థాయిలో పరిశీలించి అనుమతి ఇచ్చిన తర్వాతనే ఇంటి నిర్మాణాలను ప్రారంభించాలని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ అనుమతి లేని నిర్మాణాలు చేపడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వాటిని గుర్తించి చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటికే తమ సిబ్బంది వార్డుల వారీగా అనుమతి లేని నిర్మాణాలను గుర్తించి జాబితాను సైతం సిద్ధం చేసినట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామపంచాయతీకి విధిగా ఇంటి పన్ను సైతం చెల్లించాలని అన్నారు.

# బూత్ స్థాయి అధికారులకు శిక్షణ



**లక్షెట్టిపేట, జూలై 3 (ప్రభాత సమాచారం)**
భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గురువారం ఆర్డిఓ డి. శ్రీనివాస్, ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఎల్ఓ,లకు బిఎల్ఓ సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బిఎల్ ఓస్ కి ఓటరు జాబితా, ఓటరు జాబితాకు సంబంధించిన ఫారంల గురించి మాస్టర్ ట్రైనర్ కె. సంధ్యారాణి శిక్షణ ఇచ్చారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా బిఎల్ఓలకు పరీక్ష నిర్వహించి, రోల్ ప్లే లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రజాస్వామ్య వ్యవస్థ విజయవంతంలో బిఎల్ఓల పాత్ర కీలకంగానే పేర్కొన్నారు. ఓటు విలువ కాపాడడంలోఎన్నికల సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ఎన్నికల నిర్వహణకు కావలసిన అంశాలపై అవగాహన పెంచుకొని అవసరమైనప్పుడు అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ దిలీప్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్, శ్రావణి బిఎల్ఓలు, బిఎల్ఓ సూపర్వైజర్లు పాల్గొన్నారు.



# ప్రాణహిత పరవళ్ళు

**చెన్నూర్, జూలై 3 (ప్రభాత సమాచారం)**
నిన్న, మొన్నటి వరకు బోసిపోయి కనిపించిన ప్రాణహిత నది ప్రస్తుతం జలసవ్వడితో చిందులేస్తోంది. మహారాష్ట్రలోని ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు నదిలో క్రమేపి వరదనీరు పోటెత్తుతుంది. ఇరువైపుల తీరాలను తాకుతూ కాళేశ్వరం సమీపంలోని మేడిగడ్డ వైపు పరుగులు పెడుతోంది. స్థానికంగా పొడి వాతావరణం నెలకొని ఉన్నప్పటికీ ఎగువ నుంచి వస్తున్న వరద నది జలకళ సంతరించుకుంది.

# ఆ పంటల సాగు.. అన్నదానం కోసమే



**ముథోల్, జూలై 3 (ప్రభాత సమాచారం)**
ఈ మధ్య భక్తులు తిరుపతి, శ్రీశైలం, యాదగిరి లాంటి తదితర పుణ్యక్షేత్రాలలో సేవా కార్యక్రమాలు చేయడం గమనించే ఉంటాం. మరి కొన్ని చోట్ల భక్తులు ధనాన్ని వెచించి, నిర్మాణాలు, వసతులు ఏర్పాటు చేయడం చూశాం. ఇందుకు విరుద్ధంగా నిర్మల్ జిల్లా భైంసా మండలంలో కేదారేశ్వర ఆశ్రమం ట్రస్ట్ పదుల సంఖ్యలో గల భూమిలో దాదాపు 600 మంది భక్తులు వరి నాట్లు నాటి వ్యవసాయాన్ని పండుగగా మార్చారు. వ్యవసాయ పనుల ప్రారంభ నేపథ్యంలో, కూలీలు దొరకక సతమతమవుతూ ఉంటే ఈ సీజన్లో తాలూకాలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు ఇలా స్వచ్ఛందంగా నాట్లు వేయడానికి వచ్చారు. అయితే ఇది శ్రమ కాదు..!భక్తి అని ఇక్కడి వచ్చిన రైతులు వాపోయారు. ఇక్కడ పండిన పంటలను బాసర, నందిపేట్ ఆశ్రమంలో నిత్యదాన కార్యక్రమాలకు వినియోగిస్తారని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.

### బోథ్ వ్యవసాయ

## మార్కెట్ అభివృద్ధికి సర్వే

**బోథ్, జూలై 3 (ప్రభాత సమాచారం)**
బోథ్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో సర్వే చేపట్టారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ అభివృద్ధి కొరకు 3 కోట్ల 72 లక్షల రూపాయలు ప్రతిపాదనలు పంపామన్నారు. పంపిన ప్రతిపాదనల మేరకు అధికారులు గురువారం మార్కెట్ యార్డ్ను సందర్శించారు. మార్కెట్ యార్డులో కల్పించాల్సిన సౌకర్యాలు, ఇతర వివరాలను అడిగి తెలుసుకొని మార్కెటింగ్ చీఫ్ ఇంజనీర్ గణేష్ సర్వే చేపట్టారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ సెక్రెటరీ విటల్ ఉన్నారు.



# జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు కార్యక్రమాలు



**ఆసిఫాబాద్, జూలై 3 (ప్రభాత సమాచారం)**
కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల నిర్మూలనపై గురువారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగం యువతను నాశనం చేస్తుందని, యువత అభ్యున్నతికి అవరోధంగా నిలుస్తున్నా గంజాయి, డ్రగ్ వంటి మాదకద్రవ్యాలను సమాజం నుండి సమూలంగా నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి వంటి ఇతర మాదకద్రవ్యాలను విక్రయించినా, అక్రమ రవాణా చేసినా, వినియోగించినట్లు తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా 8712670551 నంబర్కు సమాచారం ఇవ్వాలన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన కొరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు గురువారం నిర్వహించిన కార్యక్రమాలు నిర్వహించారు.



# ప్రజలకు నాణ్యమైన సేవలే లక్ష్యం

- గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి
- వనమహోత్సంలో భాగంగా ప్రతీ ఒక్కరూ విధిగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలి
- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





**లక్ష్మణచాంద, జూలై 3 (ప్రభాత సమాచారం)**
ప్రజలకు విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో నాణ్యమైన సేవలు అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. లక్ష్మణచందా మండలంలో గురువారం జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి, పాఠశాలలు, అంగన్వాడీలు, ఎరువుల దుకాణాలను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని అవసరమైన సదుపాయాలు, మందులు అందుబాటులో ఉండాలన్నారు. పారిశుద్ధ్యం మెరుగుపరిచి, రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని వైద్యులకు సూచించారు. అనంతరం జెడ్పీ హైస్కూల్‌ను సందర్శించి, తరగతుల పరిస్థితి, మిడ్డే మీల్, ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల విద్యా స్థాయి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులతో ఇంగ్లీషు, గణిత పాఠాలు చేయించి వారిని ప్రోత్సహించారు. వనమహోత్సవంలో భాగంగా పాఠశాల ఆవరణలో అధికారులతో కలిసి కలెక్టర్ మొక్కలునాటారు. వన మహోత్సవంలో విద్యార్థుల భాగస్వామ్యం పెంచాలన్నారు. అంగన్వాడీలలో చిన్నారులకు పోషకాహారం, బొమ్మల పుస్తకాలు అందుబాటులో ఉండాలన్నారు. శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాలను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. తర్వాత గ్రోమోర్ ఎరువుల దుకాణంలో నిల్వలు, రిజిస్టర్లు, విక్రయ వివరాలను తనిఖీ చేసిన కలెక్టర్, రైతులకు నకిలీ విత్తనాలు, మందులు విక్రయించకూడదని ఆదేశించారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి జులై నెలకు అవసరమైన 9000 మెట్రిక్ టన్నుల యూరియా గాను ఇప్పటివరకు 8800 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. రైతులకు ఎరువులు సమయానికి అందేలా మండల వ్యవసాయ అధికారుల పర్యవేక్షణలో పంపిణీ కొనసాగుతోందన్నారు. ఎవరైనా అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే, సంబంధిత షాపులపై చర్యలు తీసుకోవడంతోపాటు ధరలకు విక్రయించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారులు ఎరువుల సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ తనిఖీల్లో జిల్లా విద్యాధికారి రామారావు, జిల్లా వైద్యాధికారి రాజేందర్, జిల్లా వ్యవసాయాధికారి అంజి ప్రసాద్, మండల ప్రత్యేక అధికారి అంబాజీ, తహసిల్దార్ సరిత, ఎంపీడీవో రాధా రాథోడ్, ఎంఈఓ అశోక్ వర్మ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా సౌర గిరిజల వికాస పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలి

- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్, జూలై 3 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో ఇందిరా సౌర గిరిజల వికాస పథకంను విజయవంతంగా, పారదర్శకంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి (పీవో) కుష్బూ గుప్తా, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పథకం కింద గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు ఉచితంగా బోర్లు తవ్వించి, సోలార్ పంప్ సెట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీని ద్వారా గిరిజన రైతులకు సాగునీటి సౌకర్యం లభించడంతో పాటు వ్యవసాయం అభివృద్ధి చెందుతుందని, వారి ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని చెప్పారు. గిరిజన గ్రామాల్లో వ్యవసాయ అవసరాల కోసం నీటి వనరుల అభివృద్ధికి ఈ పథకం ఎంతగానో తోడ్పడుతుందని, ప్రతి హబిటేషన్‌కు తగిన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పథకం అమలులో భాగంగా, మండల స్థాయిలో ఎంపీడీవో అధ్వర్యంలో 9 మంది సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేయాలని, అలాగే నియమ నిబంధనలపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండేందుకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఐటిడిఏ పీవో కుష్బూ గుప్తా మాట్లాడుతూ, లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా నిర్వహించాలని, కమిటీలు అర్హులను గుర్తించి వారికి తగిన పరికరాలు అందజేయాలన్నారు. సాగునీటి సదుపాయం కలిగిన రైతులు వాణిజ్య పంటలు, కూరగాయలు, ఆయిల్ పామ్ వంటి పంటలను సాగుచేసేలా ప్రోత్సహించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఎఫ్ఓ నాగిని భాను, జడ్పి సీఈఓ గోవింద్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అంబాజీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఉద్యానవన శాఖ అధికారి రమణ, ఎంపీడివోలు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో జోరందుకున్న
# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం
### పల్లెబాటలో ఎంపీడీఓ, హౌసింగ్ అధికారులు

**ముథోల్, జూలై 3 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ పథకం కింద ఇండ్ల నిర్మాణం ముథోల్ మండలంలోని చురుకుగా కోనసాగుతున్నాయి. మండలానికి 489 ఇండ్లు మంజూరు అయ్యాయి. ఇళ్లను వెంటనే ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాలు ఇవ్వడంతో ఎంపీడీఓ, హౌసింగ్ అధికారులు, పల్లెబాట పట్టారు. ప్రతిరోజు ఇండ్ల పురోగతిపై కలెక్టర్ అడిగి తెలుసుకోవడమే కాకుండా, సమీక్ష సమావేశాలు నిర్వహిస్తుంది. దీంతో ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శులు, హౌసింగ్ అధికారులు ఉరుకులు,పరుగులు పెడుతున్నారు. ఇందిరమ్మ పథకం కింద ఎంపికైన లబ్ధిదారులను ఎంపిడిఓ, హౌసింగ్ అధికారులు, ఇందిరమ్మ కమిటీల సహకారం తో లబ్ధిదారులను కలిసి అవగాహన కల్పిస్తున్నారు. ఇందిరమ్మ పథకం నిబంధనలను తెలియజేస్తున్నారు.ప్రభుత్వం ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలను మంజూరు చేస్తుంది. విడుదల వారిగా బిల్లుల వస్తాయని అధికారులు పేర్కొంటున్నారు. బేస్మెంట్ పూర్తి అయిన వెంటనే లక్ష రూపాయలు, గోడల నిర్మాణం తర్వాత లక్ష, స్లాబ్ తర్వాత రెండు లక్షలు, ఇంటి నిర్మాణం పూర్తిగా అయిన తర్వాత లక్ష రూపాయల, డబ్బు లు లబ్ధిదారుల అకౌంట్లో జమ అవుతాయని అధికారులు పేర్కొంటున్నారు. దీంతో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణంకు ఆసక్తి చూపుతున్నారు. ఇప్పటికే మండలంలో ఇండ్లు 241 ఇండ్ల పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. అధికారులతో పాటు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కూడా, లబ్ధిదారులు ఇండ్లు నిర్మించుకునే విధంగా చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే యాభై శాతం ఇండ్ల పనులు కొనసాగుతున్నాయని, మీగితా ఇండ్ల నిర్మాణం పనులను లబ్దిదారులు కట్టుకునే విధంగా చర్యలు చేపడుతున్నమని ఎంపీడీఓ శివ కుమార్ తెలిపారు.

## తెలంగాణ తొలి అమరుడు
# నేడు దొడ్డి కొమురయ్య వర్ధంతి

**మంచిర్యాల, జూలై 3 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య. భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేసిన దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాల యాల భవన సమావేశ మందిరంలో ఈ నెల 4వ తేదీ ఉదయం 9.30 గంటలకు దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. పురుషోత్తం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకలకు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలల
# బలోపేతానికి బీజేపీ కృషి



**మందమర్రి, జూలై 3 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం విద్యారంగ పరిరక్షణకు, పాఠశాలల బలోపేతానికి బీజేపీ కృషి చేస్తుందని బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్ స్పష్టం చేశారు. మండలంలోని అందుగులపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బీజేపీ నాయకులు దార రవిసాగర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాలు, బ్యాగులు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం విద్యారంగానికి నిధులు కేటాయించి, ఉచిత నాణ్యమైన విద్యను అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక సంస్థలు వసతులు మెరుగుపరచాలని కోరారు. గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తగిన కృషి చేస్తామన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు అందుగుల శ్రీనివాస్, మండల అధ్యక్షులు జనార్ధన్, ఇంచార్జ్ సంజీవరావు, కన్వీనర్ అక్కల రమేష్, పట్టణ అధ్యక్షులు సప్పిడి నరేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని
# సన్మానించిన అరిగెల

**ఆసిఫాబాద్, జూలై 3 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన రామచందర్ రావును గురువారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో భాజపా సీనియర్ నాయకులు, వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వరావు పుష్పగుచం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ త్వరలోనే ఆసిఫాబాద్ జిల్లాను పర్యటిస్తానని, పార్టీ అభివృద్ధి కోసం అందరూ కలసికట్టుగా పని చేయాలన్నారు,ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రవేశపెడుతున్న అభివృధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు.



# బోథ్ ఎస్టీ హాస్టల్‌లో విద్యార్థులకు పురుగుల అన్నం

## హాస్టల్ ఇన్‌చార్జిని అడిగితే విద్యార్థికి టీసీ ఇస్తానని బెదిరింపు





**బోథ్, జూలై 3 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని ఎస్టీ హాస్టల్‌లో విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా హాస్టల్‌లో అందించిన అన్నంలో పురుగులు రావడం, నీళ్ల పప్పు పెట్టడం వంటి విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ పరిస్థితిపై ఓ విద్యార్థి హాస్టల్ ఇన్చార్జిని ప్రశ్నించగా, సమస్యను పరిష్కరించాల్సిన అధికారి విద్యార్థిని టీసీ ఇస్తానని బెదిరించడమే కాక, విమర్శలపాలయ్యాడు. పిల్లల ఆరోగ్యాన్ని ప్రశ్నార్థకంగా మారుస్తున్న ఈ పరిస్థితిపై విద్యార్థి సంఘాల ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై స్పందించిన ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు మున్సిఫ్, హాస్టల్‌లో భోజన నాణ్యతపై తక్షణమే విచారణ జరపాలని డిమాండ్ చేశారు. విద్యార్థిని బెదిరించిన హాస్టల్ ఇన్చార్జిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వర్షాకాలంలో వ్యాధులు ఎక్కువగా వ్యాపించే అవకాశం ఉన్నప్పటికీ, హాస్టల్‌లో కనీస మెడిసిన్ సౌకర్యం లేకపోవడం బాధాకరమన్నారు. విద్యార్థులు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని చెబుతున్నా, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని సంబంధిత అధికారులు వారం రోజుల్లో చర్యలు తీసుకోకపోతే జిల్లా కలెక్టర్‌ను కలిసి మరింత తీవ్రంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## ముత్యాల పోచమ్మకు బోనాలు



**ఖానాపూర్, జూలై 3 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్ పట్టణంలోని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ముత్యాల పోచమ్మ పండుగ ప్రారంభమైంది. గణపతి పూజ, గౌరీ పూజ, పుణ్యవచనం, గోదావరి నీటిని తెచ్చి అమ్మవారికి అభిషేకం చేయడం, అమ్మవారిని అలంకరించడం, నైవేద్యం పెట్టడం, హారతి పూజాకార్యక్రమాలు నిర్వహించి అమ్మవారికి మహిళలు పెద్దఎత్తున బోనాలు సమర్పించారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేస్తా



**ఖానాపూర్, జూలై 3 (ప్రభాత సమాచారం)**
బీజేపీ బలోపేతానికి కృషి చేద్దామని ఉట్నూరు మండల నాయకులు అన్నారు. బీజేపీ ఖానాపూర్ నియోజకవర్గ కో కన్వీనర్ గా నియమితులైన ఆరెల్లి మోహన్ ను గురువారం ఉట్నూర్లో వారు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు బింగి వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు కొల్లిపాక రాజశేఖర్, జిల్లా కార్యదర్శి కొండేరి రమేష్, మండల ఉపాధ్యక్షులు అర్జున్ సింగ్, ప్రధాన కార్యదర్శి ఎస్. రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెను జయప్రదం చేద్దాం



**కాగజ్‌నగర్, జూలై 3 (ప్రభాత సమాచారం)**
కాగజ్ నగర్ మండలంలోని మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఐఎస్ శ్రీకాంత్‌కు తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో జూలై 9న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు వెలిశాల క్రిష్ణమాచారి మాట్లాడుతూ 9న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం అని ప్రజలకు తెలిపారు.

## ఉమ్మడి జిల్లాకు రెయిన్ అలర్ట్

**ఆదిలాబాద్, జూలై 3 (ప్రభాత సమాచారం)**
బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ ఉపరితల ద్రోణి కారణంగా ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అలాగే రేపు కూడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. జిల్లాల్లో క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్టు పేర్కొంది. అదే విధంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని పిడుగులు పడే అవకాశం ఉందని వ్యవసాయ పనులు చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వర్షంలో చెట్ల కింద ఉండవద్దన్నారు.

## మొక్కలు నాటుదాం... ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం




**ఖానాపూర్, జూలై 3 (ప్రభాత సమాచారం)**
మొక్కలు నాటుదాం. ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం అని ప్రతి ఒక్కరు సంకల్పించుకొని మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని, ప్లాస్టిక్ భూతమును తరిమికొట్టాలని మండల ప్రత్యేక అధికారి జీవరత్నం అన్నారు. విధి నిర్వహణలో భాగంగా గురువారం సుర్జాపూర్ గ్రామపంచాయతీని, జిల్లా పరిషత్ హైస్కూల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మొక్కలు నాటడం వల్ల కలిగే లాభాలను, ప్లాస్టిక్ వాడకం వల్ల వచ్చే నష్టాలను వివరించినారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీత, ఎంపీఓ రత్నాకర్ రావు, గ్రామ కార్యదర్శి, ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లికి బోనాలు

**లక్షెట్టిపేట, జూలై 3 (ప్రభాత సమాచారం)**
మండలంలోని హనుమంత్ పల్లి గ్రామంలో ఆషాఢ మాసం సందర్భంగా గురువారం గ్రామంలో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మహిళలు బోనాలతో ఊరేగుతూ పోచమ్మ ఆలయానికి తరలివెళ్లి బోనం సమర్పించారు. అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పొన్నం తిరుపతి గౌడ్, అన్నం వెంకన్న, ఆకుల భీమయ్య, బొమ్మచుక్కయ్య, కొంజర్ల ప్రసాద్, గ్రామస్తులు పెద్ద మొత్తంలో పాల్గొనడం జరిగింది.



## ఫ్రిజ్ షార్ట్ సర్క్యూట్
# మంటలతో ఇల్లు దగ్ధం



**లక్షెట్టిపేట, జూలై 3 (ప్రభాత సమాచారం)**
లక్షెట్టిపేట పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల సమీపంలో ఘోర ఘటన జరిగింది. రిటైర్డ్ ఉపాధ్యాయురాలు ధనలక్ష్మికి చెందిన ఇంట్లో గురువారం ఫ్రిజ్‌లో షార్ట్ సర్క్యూట్ జరగడంతో ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో వంటగదిలో ఉన్న ఇంటి సామాన్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. అప్పుడు ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పొగలు బయటకు రావడం గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ గోపతి సురేష్ తన సిబ్బందితో వచ్చి ఇంటి తాళాలు పగలగొట్టి మంటల్ని అదుపులోకి తీసుకువచ్చారు. వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించగా, వారు వచ్చి మంటలను పూర్తిగా ఆర్పారు. ఇంటి యజమాని అశ్విన్ చేరుకునేసరికి మంటలు అదుపులోకి వచ్చాయని అధికారులు తెలిపారు. ఆస్తి నష్టం వివరాలు అంచనా వేయాల్సి ఉంది.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**మామడ, జూలై 3 (ప్రభాత సమాచారం)**
మండలంలోని న్యూ సాంగ్వి గ్రామానికి చెందిన ఆలకుంట గంగాధర్ (42) బుధవారం రాత్రి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై అశోక్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి గత కొన్ని రోజుల నుంచి గంగాధర్ మతిస్థిమితం లేకపోవడం అదే విధంగా రెండు నెలల క్రితం కూతురుకు విడాకులు కావడంతో మనస్తాపం చెంది ఇంటిలో ఉరి వేసుకొని మరణించాడు. భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తుస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.



## 7వ చిన్న తరహా నీటి వనరుల
# గణనపై అధికారులకు శిక్షణ




**మంచిర్యాల, జూలై 3 (ప్రభాత సమాచారం)**
7వ చిన్న తరహా, 2వ నీటి వనరుల గణనపై మండల ప్రణాళిక, గణాంక అధికారులకు శిక్షణ అందించడం జరిగిందని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వి. పూర్ణచంద్రరావు తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మండల ప్రణాళిక, గణాంక అధికారులకు ఏర్పాటు చేసిన నీటి వనరుల గణనపై శిక్షణ కార్యక్రమానికి భూగర్భ జలశాఖ, జిల్లా నీటి పారుదల శాఖ, జిల్లా ఉద్యానవన - పట్టు పరిశ్రమ శాఖ అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి మాట్లాడుతూ 7వ చిన్న తరహా, 2వ నీటి వనరుల గణనపై మొబైల్ యాప్ ద్వారా గణన చేసే విధానంపై అధికారులకు వివరించడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణలో జిల్లాలోని అన్ని నీటి వనరులను గ్రామాల వారిగా, వనరుల వారిగా గణన చేసేందుకు రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన ఉప గణాంక అధికారి ద్వారా శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. శిక్షణ పొందిన అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గణాంక అధికారి, డివిజనల్ ఉప గణాంక అధికారి, కార్యాలయ ఉప గణాంక అధికారి, మండల ప్రణాళిక, గణాంక అధికారులు పాల్గొన్నారు.



# అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు జారీ చేయాలి

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, జూలై 3 (ప్రభాత సమాచారం)**
రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హత గల లబ్ధిదారులకు రేషన్కార్డులను జారీ చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలోని తహశిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి దరఖాస్తుల ప్రక్రియ, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్కార్డుల కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే రేషన్కార్డులు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, వివిధ రకాల ధృవపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు. స్థానిక ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తుందని, పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. దాంపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఇంటి నిర్మాణం చేపట్టాలని, లబ్దిదారులు నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. నిర్మాణ స్థాయికి అనుగుణంగా బిల్లులు చెల్లించడం జరుగుతుందని, బేస్మెంట్ స్థాయి వరకు పూర్తి అయిన బిల్లులు సంబంధిత లబ్దిదారుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో నివాసాలకు అందుతున్న మిషన్ భగీరథ నీటి సరఫరా ప్రక్రియను పరిశీలించారు. ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీరు అందించాలని, వాటర్ ట్యాంక్లు, మోటార్లు, పైప్ లైన్ల లీకేజీ సమస్యలను తక్షణమే పరిష్కరించి నీటి సరఫరాను పునఃరుద్దరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని, ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తలను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహశిల్దార్ సదానందం, మండల పంచాయతీ అధికారి సతీష్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహం విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి




## సంక్షేమ వసతి గృహాలను తనిఖీ చేసిన ఎస్సీ ఈడీ

**మందమర్రి, జూలై 3 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ సాంఘిక సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సాంఘిక సంక్షేమ శాఖ ఈడి చాతరాజుల దుర్గాప్రసాద్ ఆదేశించారు. పట్టణంలోని పాత బస్టాండ్లోనీ సాంఘిక సంక్షేమ బాలికల కళాశాల వసతి గృహాన్ని, భాగ్యనగర్ కాలనీలో గల సాంఘిక సంక్షేమ బాలుర కళాశాల వసతి గృహాన్ని, శ్రీపతి నగర్ లో గల సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాల వసతి గృహాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు రికార్డులను, విద్యార్థులకు అందిస్తున్న భోజన వివరాలను ఆయన పరిశీలించారు. సంక్షేమ వసతి గృహాలలో చదువుకునే విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను అందించాల్సిన బాధ్యత హాస్టల్ వార్డెన్ లదేనని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని వంట గది, హాస్టల్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు ఆరోగ్యపరంగా ఎలాంటి ఇబ్బందులు కలగవద్దని ఆయన సూచించారు. నిత్యం విద్యార్థులతో మమేకమై వారి బాగోగులు చూడాలని అన్నారు. ఆయన వెంట ఏఎస్ఓ రవీందర్, వార్డెన్ లు తిరుమల, కిషోర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ రక్షణకు విధిగా మొక్కలు నాటాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్, జూలై 3 (ప్రభాత సమాచారం)**
పర్యావరణ రక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు.గురువారం ఆసిఫాబాద్ మండలం బాబాపూర్ లోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో వన మహోత్సవంలో భాగంగా డిఎండబ్ల్యూఓ నదీమ్తో కలసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్ తరాల ను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు.అనంతరం పాఠశాల వంటగది ,సరుకులను పరిశీలించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎల్సి పుష్పలత, గురుకుల పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

## బీఎస్పీ జిల్లా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్



**మందమర్రి, జూలై 3 (ప్రభాత సమాచారం)**
త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో బీఎస్పీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించేలా నాయకులు, కార్యకర్తలు, కృషి చేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ముల్కల రాజేంద్రప్రసాద్ కోరారు. పట్టణంలోని పాత బస్టాండ్ లో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు బిఎస్పీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగుతామని ఆయన స్పష్టం చేశారు. జిల్లా పరిషత్ ఎన్నికల్లో బిఎస్పి కీలకంగా మారుతుందని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ పట్టణ అధ్యక్షులు గాజుల శంకర్, మండల అధ్యక్షులు మతీన్ ఖాన్, షేక్ రహీం బాబా, ఎస్ కే వాజీద్, షేక్ సర్ఫ్ అలంలు పాల్గొన్నారు.

# కార్పొరేట్కు అనుకూలంగా కార్మిక చట్టాలను రద్దుకు యత్నం

**మంచిర్యాల, జూలై 3 (ప్రభాత సమాచారం)**




కార్పొరేట్ వ్యవస్థకు అనుకూలంగా ఉంచేందుకే కార్మిక చట్టాలను రద్దు చేసే ప్రయత్నం చేస్తున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ అన్నారు. మంచిర్యాల సిపిఐ కార్యాలయంలో గురువారం జరిగిన వామపక్ష పార్టీల సమావేశంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకే రవి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి లాల్ కుమార్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి దేవరాజులతో కలిసి ఆయన మాట్లాడారు. 44 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 కోడ్ లను అమలు చేయడం అంటే కార్పొరేట్ అధిపతులకు అనుకూలం అని, సహజ సంపదలను కార్పొరేట్లకు కట్టపెట్టడానికేనని, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసేందుకే 44 కార్మిక చట్టాల రద్దు అని ఇది బిజెపి ప్రభుత్వంను కార్పోరేట్ శక్తుల ద్వారా సుస్థిరం చేసేందునని విమర్శించారు. జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు,ఉద్యోగులు పాల్గొని బిజెపి ప్రభుత్వం కు నిరసన తెలుపాలని కోరారు.

# ఘనంగా మెకానిక్ డే వేడుకలు

**మందమర్రి, జూలై 3 (ప్రభాత సమాచారం)**
పట్టణ మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రపంచ మెకానిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పాత బస్టాండ్ ఏరియాలో గురువారం నిర్వహించిన వేడుకల్లో ప్రపంచ మెకానిక్ దినోత్సవాన్ని పురస్కరించుకొని యూనియన్ పట్టణ అధ్యక్షులు చిరుత మల్లేష్ యూనియన్ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రతి సంవత్సరం జూలై 3న మెకానిక్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటామన్నారు. వాహనాలు, యంత్రాలు ఇతర సాంకేతిక పరికరాలను సరి చేయడం, నిర్వహించడంలో నైపుణ్యం కలిగిన మెకానిక్ల కృషిని మరువలేమన్నారు. వాహనాలు, యంత్రాల మరమ్మత్తులు చేయడంలో మెకానిక్ ల కృషిని అభినందించేందుకే మెకానిక్ డే వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు ఎర్రోజు బ్రహ్మం, ప్రధాన కార్యదర్శి ముత్యంపల్లి భాస్కర్, మర్రి రాము, మెరుగు కిషన్, కస్తూరి సత్యం,కుమార్, ఓ శ్రీనివాస్, తుమ్మల శ్రీనివాస్, సురేష్, మున్నా, ఓదెలు, శ్రీను, జగదీష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.




# ఈ-పాస్ యంత్రాల పంపిణీ




**నెన్నెల, జూలై 3 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని రైతు వేదికలో భీమిని, నెన్నెల, కన్నెపల్లి, వేమనపల్లి మండలాల ఎరువుల డీలర్లకు ఈ-పాస్ యంత్రాలను జిల్లా వ్యవసాయ అధికారి కల్పన పంపిణీ చేశారు. గురువారం ఆమె మాట్లాడుతూ ఈ పాస్ యంత్రాల ద్వారానే ఎరువులు విక్రయించాలని, అమ్మకాల నిలువల్లో పారదర్శకత పాటించాలని సూచించారు. ఈ-పాస్తో వివరాలు నమోదు చేస్తే ఎరువులు ఎవరి పేరు మీద అమ్మారనేది తెలుస్తుందన్నారు.



# యూరియా కోసం రైతుల రాస్తారోకో

**రెబ్బెన, జూలై 3 (ప్రభాత సమాచారం)**
రెబ్బెన మండలం కేంద్రంలో గురువారం రైతులు యూరియా కోసం అంతరాష్ట్ర రహ దారిపై రాస్తారోకో నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయానికి బుధవారం రెండు లారీల యూరియా లోడ్ రాగా రైతులు యూరియా కోసం అక్కడికి పెద్ద ఎత్తున చేరుచేరుకోవడంతో ఘర్షణ జరిగింది. అధికారులు అక్కడికి వచ్చిన రైతులకు టోకెన్లు అందించి ఒక లారీ లోడ్ యూరియాను పంపిణి చేశారు. చీకటి పడడంతో హమాలీలు వెళ్లిపోగా యూరియా పంపిణీ నిలిపివేశారు. రైతులందరికీ యూరియా బస్తాలు అందించాలని డిమాండ్ చేయడంతో గురువారం పంపిణీ చేస్తామని టోకెన్లు ఇచ్చి పంపించారు. గురువారం ఉదయం 11 గంటల వరకు పీఏసీసీఎస్ కార్యాలయం తెరుచుకోక పోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ అంతరాష్ట్ర రహదారిపై బైఠాయించి ఆందోళన చేశారు. విషయం తెలుసుకున్న రెబ్బన ఎస్సై చంద్రశేఖర్ సంఘటన స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడి యూరియా బస్తాలు అందరికీ అందించే విధంగా చర్యలు తీసుకోవడంతో రాస్తారోకో విరమించారు. పంపిణీ చేయకపోవడంతో రైతులు నిరాశగా వెళ్లిపోయారు.



## మొక్కలు నాటిన విద్యార్థులు

**కుభీర్, జూలై 3 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రం కుభీర్ లోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... మానవ మనుగడకు చెట్లే ఆధారమని, కావున ప్రతి ఒక్కరు మొక్కలను నాటి పరిరక్షణ బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసమే సమ్మె

**నిర్మల్, జూలై 3 (ప్రభాత సమాచారం)**
దేశంలో అసంఘటిత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసమే ఈనెల 9న కార్మికుల సార్వత్రిక సమ్మె నిర్వహిస్తున్నట్టు ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి రాజన్న తెలిపారు. గురువారం నిర్మల్ పట్టణంలోని బీడీ కార్మికులను బీడీ పరిశ్రమను సందర్శించి సమ్మె యొక్క ప్రాధాన్యతను వివరించి యాజమాన్యులకు సమ్మె నోటీసులు అందించారు. కార్మికులకు పని భద్రత కల్పించాలని కూలీలు పెంచాలని లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలని ఇతర డిమాండ్లతో ఈ సమ్మె నిర్వహిస్తున్నామన్నారు. నాయకులు కిషన్ పోశెట్టి లక్ష్మీ గంగాబాయి గఫూర్ గంగన్న రైతులు పాల్గొన్నారు.



# వసతి గృహాల్లో వసతులు కల్పించాలి

### ఐటిడిఏ పిఓ ఖుష్బు గుప్త

**నిర్మల్, జూలై 3 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ బాలికల వసతి గృహాన్ని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఖుష్బూ గుప్త ఆకస్మికంగా సందర్శించారు. వంటగది, స్టోర్ రూమ్, రికార్డులను పరిశీలించి పిఓ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న బోధన, మౌలిక సదుపాయాలు, భోజన ఏర్పాట్లను ఆమె సమీక్షించారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు మెరుగైన వసతులు కల్పించాలని పిఓ ఆదేశించారు. ప్రతి రోజు మెనూ ప్రకారం నాణ్యమైన



భోజనం అందించాలని, పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అంబాజీ, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణ పకడ్బందీగా నిర్వహించాలి



**బెజ్జూర్, జూలై 3 (ప్రభాత సమాచారం)**
ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని కాగజ్‌నగర్ సబ్‌కలెక్టర్ శ్రద్ధశుక్లా అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో బూత్‌స్థాయి అధికారుల శిక్షణ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో నకిలీ ఓటర్లు, చనిపోయిన వారిని గుర్తించి తొలగించాలని సూచించారు. 18 ఏళ్లు పైబడిన వారిని గుర్తించి ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఫారం 6, 7, 8 ముఖ్యమైనవని వీటిలో వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రామ్మోహన్‌రావు, డీటీ బీమ్లానాయక్, డీటీ

**ఓటరు జాబితాను పకడ్బందీగా నిర్వహించాలి**
**ఆసిఫాబాద్ సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లా**

జోగయ్య, సీనియర్ అసిస్టెంట్ సంతోష్ ఉన్నారు. ఓటరు నమోదు ప్రక్రియను సిబ్బంది జాగ్రత్తగా నిర్వహించాలని ఆర్డీవో లోకేశ్వర్ సూచించారు. రెబ్బెన మండల కేంద్రంలోని కేకే గార్డెన్‌లో బీఎల్‌వోలకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడా రు. ఓటరు నమోదులో బీఎల్‌వోలు ఫారం నంబర్ 6, 6ఎ, 8 నింపే క్రమంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా జాబితా రూపొందించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సూర్య ప్రకాష్, సిబ్బంది పాల్గొన్నారు.



### విద్యార్థులకు ఉచితంగా
## స్కూల్ బ్యాగుల పంపిణీ

**రామకృష్ణాపూర్, జూలై 3 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు పంపిణీ చేయడం అభినందనీయమని క్యాతన్‌పల్లి పుర కమిషనర్ రాజు అన్నారు. గురువారం యువత జనం కోసం అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక సింగరేణి ఠాగూర్ స్టేడియం ఎదుట గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 40 మంది విద్యార్థులకు పుర కమిషనర్ రాజు చేతుల మీదగా ఉచితంగా స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యువత జనం కోసం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేష్, యువత ఉపాధ్యక్షుడు వెరైటీ తిరుపతి, కార్యదర్శి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని
## కలిసిన నిర్మల్ నేతలు



**నిర్మల్, జూలై 3 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర బీజేపీ అధ్యక్షునిగా ఎన్నికైన రామచందర్‌రావును గురువారం నిర్మల్ జిల్లాకు చెందిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావుల రామలత ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు కలిసి సన్మానం చేశారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయనను సన్మానించారు. నిర్మల్ జిల్లాకు రావాలని కోరినట్లు జిల్లా నేతలు తెలిపారు.

## ఉరివేసుకుని వృద్ధుడి మృతి

**బెల్లంపల్లి, జూలై 3 (ప్రభాత సమాచారం)**
కుటుంబ కలహాలు, మద్యానికి బానిసై ఓ వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం చోటు చేసుకుంది. వన్ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బూడిదిగడ్డ బస్తీకి చెందిన రాధారపు రామచందర్(70) ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ కలహాలతో కుటుంబానికి కొంత కాలం నుంచి దూరంగా.. ఒంటరిగా ఉంటున్నాడు. మద్యం తాగి వచ్చి తరచుగా భార్య శాంత ఉన్న ఇంటికి వెళ్ళి గొడవ పడేవాడు. ఎప్పటిలాగే మ ద్యం తాగొచ్చి భార్యతో గొడవపడ్డాడు. ఇదే క్రమంలో ఇంటికి వెళ్ళిన రామచందర్ ఉరివేసుకొని మృతి చెందాడు.

# బాసర ట్రిపుల్ ఐటీ హౌస్ కీపింగ్ సిబ్బంది ఆందోళన

**ముథోల్, జూలై 3 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా బాసర ఐఐఐటీ వద్ద ఆందోళన వాతావరణం నెలకొంది. రెండు నెలలుగా జీతాలివ్వకపోవడంతో పారిశుద్ధ్య కార్మికులు కళాశాల ప్రధాన గేటు వద్ద ఆందోళన నిర్వహించారు. విధులు బహిష్కరించిన సుమారు 150 మంది కార్మికులు గేటు వద్ద బైఠాయించారు. 2 నెలల నుంచి ఫస్ట్ మ్యాన్ కంపెనీ జీతాలు ఇవ్వటం లేదని, 8 వీడీఏలు ఇవ్వకుండా నిలిపివేశారని ఆందోళన వ్యక్తం చేశారు. కళాశాల అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. నెలల తరబడి జీతాలు ఇవ్వకుండా శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని మండిపడ్డారు. తమ న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం మీడియా ముఖంగా చెబితే వేధింపులకు గురి చేస్తున్నారని, విధుల నుంచి తొలగిస్తామని బెదిరిస్తున్నారని కార్మికులు వాపోయారు. తమ ఆవేదన ఎవరికి చెప్పుకోవాలో తెలియక గేటు ముందు బైఠాయించామన్నారు. పెరిగిన జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.






# ప్రాథమిక హక్కుల రక్షణకు పోరాటాలు

- నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి - కేంద్రం కార్పొరేట్ అనుకూల, మతోన్మాద చర్యలు వీడాలి
- రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయని బీజేపీ - సార్వత్రిక సమ్మెలో కార్మికవర్గం కదం తొక్కాలి
- ముథోల్ నియోజకవర్గ స్థాయి సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బొమ్మేన సురేష్

**ముథోల్, జూలై 3 (ప్రభాత సమాచారం)**

ఈ నెల 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బొమ్మేన సురేష్, వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కూమార్ లు కోరారు. నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌లో డిలాక్స్ ఫంక్షన్ హాల్‌లో సీఐటీయూ ముథోల్ నియోజకవర్గస్థాయి సమావేశం గురువారం నిర్వహించారు. నియోజకవర్గం పరిధిలో సీఐటీయూ అనుబంధం సంఘాల్లో కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా కార్మికుల సత్తా చాటాలని వారు పిలుపునిచ్చారు. సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం కలిసి సమ్మె నిర్వహించబోతున్నట్లు తెలిపారు. శతాబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్స్ తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోందని వారు ఆరోపించారు. ఈ చర్యలు భారత రాజ్యాంగం లో ఆర్టికల్ 19(1),ఆర్టికల్ 21,24,39(డి)కి విరుద్ధమైనదని వారు పేర్కొన్నారు. కోడ్స్ అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల సమష్టి బేరసారాల శక్తి నిర్వీర్యం చేయబడు తుందని, సమ్మె హక్కును సైతం లేకుండా చేస్తుందన్నారు. ఉద్యోగ భద్రత, ఉపాధి భద్రత కోల్పోతారుని వాపోయారు. మేలో దేశ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని 2025 మే 20 జరగవలసిన సమ్మెను 2025 జూలై 9 కి మార్పు చేసిందన్నారు. జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను కార్మికులు పెద్ద ఎత్తున హాజరై కార్మికుల సత్తా చాటాలని వారు కోరారు. సిఐటియు జిల్లా అధ్యక్షురాలు గంగమణి మాట్లాడుతూ.. కార్మికుల కనీసం అయితే రూ.26 వేలఇవ్వాలని, మన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. లేబర్ కోడ్ చట్టాలు రద్దు చేయాలని, గ్రామపంచాయతీ కార్మికుల 3 నెలల పెండింగ్ జీతం విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు గంగమణి, ఆశ వర్కర్ జిల్లా అధ్యక్షులు బి సుజాత, ఆశ వర్కర్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు విజయ, ముథోల్ నియోజక వర్గ అధ్యక్షులు ఇంద్రమాల, కార్యదర్శి సరిత, నాయకులు నందా,మౌనిక, విజయ, తెలంగాణ అంగన్వాడీ యూనియన్ సీఐటీయూ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు రజియా,కార్యదర్శి రేష్మ, గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ అధ్యక్షుడు రమేష్, కార్యదర్శి దేవరావు, ఉపాధ్యక్షులు నాగేష్, రాజు సతీష్ రతన్ సాయినాథ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నాగపూర్ తిరుపతి,ముథోల్ నాయకుడు గంధం, లింగన్న, తదితరులు పాల్గొన్నారు.



## 'ఆరోగ్య పాఠశాల' కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్

**ఆదిలాబాద్, జూలై 3 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల్లో మంచి అలవాట్లు అలవడేలా 'ఆరోగ్య పాఠశాల' కార్యక్రమాన్ని కలెక్టర్ రాజర్షి షా ప్రారంభించారు. గతేడాది లాగే ఈ సారి మరింత పకడ్బందీగా ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఉన్నత పాఠశాలలు, కళాశాలలతో పాటు ప్రాథమికోన్నత పాఠశాలల్లోనూ ఆరోగ్య పాఠశాల కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో సృజనాత్మకతని వెలికి తీసేలా నగదు పురస్కారాలు ఇస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో డీఈవో శ్రీనివాస్ రెడ్డి, ఎంఈవో సోమయ్య, హెచ్.ఎం. లక్ష్మణ్ పాల్గొన్నారు.



## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

**బెల్లంపల్లి, జూలై 3 (ప్రభాత సమాచారం)**



సార్వత్రిక సమ్మెను సకలజనులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ నాయకులు చిప్ప నరసయ్య, రాజమౌళి పిలుపునిచ్చారు. బెల్లంపల్లి సీపీఐ కార్యాలయంలో గురువారం పట్టణ కార్యవర్గ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య, పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి పాల్గొని మాట్లాడారు. ఈనెల జూలై 9 తారీఖున కార్మిక సంఘాలు తలపెట్టిన సమ్మెను విజయవంతం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వర్గ హక్కులను కాలరాస్తూ బడా పారిశ్రామికవేత్తలకు ఊడిగం చేస్తూ వాళ్ల మెప్పు పొందడానికి 44 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు కోడ్‌లను తీసుకొచ్చి కార్మిక, కార్మిక కుటుంబాలలో అశాంతిని సృష్టించిందని విమర్శించారు. సమావేశంలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్, మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## సబ్సిడీపై వరి విత్తనాల పంపిణీ



**మందమర్రి, జూలై 3 (ప్రభాత సమాచారం)**

జాతీయ ఆహార భద్రత మిషన్ పథకం కింద రైతులకు మంజూరైన వరి విత్తనాల చిరు సంచులను చెన్నూరు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు బానోత్ ప్రసాద్ పంపిణీ చేశారు. మండలంలోని పులిమడుగు గ్రామానికి చెందిన రైతులు భుక్యా అలివేణి, కున్సోతు సత్యవ్వలకు వరి కెఎన్ఎం 7715, కే ఎన్ఎం 12510 అను రెండు రకాల వరి విత్తనాల చిరు సంచులను 100% సబ్సిడీపై గురువారం అందచేశారు. ఈ సందర్భంగా చెన్నూరు ఎడిఎ ప్రసాద్ మాట్లాడుతూ... ఒక్కో సంచి ఐదు కిలోల బరువు ఉండి పది గుంటల పొలంలో నాటు వేయడానికి సరిపోతుందని, ఈ విత్తనాలను ప్రత్యేకంగా నారు పోసి వ్యవసాయ అధికారుల సూచనలను పాటిస్తూ ప్రత్యేక యాజమాన్య పద్ధతులను పాటిస్తూ సాగు చేయాలని కోరారు. విత్తన పనితీరు ఆధారంగా మిగతా రైతులకు చిరు వరి విత్తనాలను అందించడం జరుగుతుందన్నారు. యాజమాన్య పద్ధతులను పాటించి సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, వ్యవసాయ విస్తరణ అధికారులు కనకరాజు, ముత్యం తిరుపతి, రైతులు నీలయ్య, కిషన్, రాజవ్వ పాల్గొన్నారు.



## యువత సన్మార్గంలో పయనించాలి

### ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్

**బోథ్, జూలై 3 (ప్రభాత సమాచారం)**

బోథ్ మండలంలోని కౌట (బి) గ్రామంలో గురువారం జిల్లా పోలీసు మరియు వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన యాంటీ డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమానికి ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్యఅతిథిగా పాల్గొని యువతకు విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. మొదటగా జిల్లా ఎస్పీకి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ యువత ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించే విధంగా కృషి చేయాలని తెలిపారు. గ్రామంలో ఎందరో మంది ఉన్నత స్థానాలకు ఎదిగారని వారిని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు తెలిపారు. యువతకు మాదకద్రవ్యాల పై అవగాహన కల్పించి వాటి బారిన పడితే జరిగే అనర్థాలపై వివరించారు. ముఖ్యంగా విద్యార్థులకు అండగా అదిలాబాద్ జిల్లా షీ టీం బృందం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని ఎలాంటి సహాయ సహకార 87165953 నంబర్ కి సంప్రదించాలని సమాచారం. అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాల పై ప్రజలు మెసేజ్ యువర్ ఎస్పీ అనే కార్యక్రమంలో ప్రారంభించబడిన 8712659973 నెంబర్‌కి సమాచారం అందించవచ్చని తెలిపారు. అనంతరం యాంటీ డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలలో గెలుపొం దిన విద్యార్థులకు ప్రశాంత పత్రాలను అందజేసి అభినందించారు. గంజాయి పండించిన, వ్యాపారం చేసిన, సేవించినా చట్ట ప్రకారం నేరంగా పరిగణించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ డిఎస్పి జీవన్ రెడ్డి, ఎస్ఐ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.



## నడవలేని స్థితిలో ఉన్న రైతు వద్దకు వచ్చి సమస్యను తెలుసుకున్న తహసీల్దార్

**దిలావర్‌పూర్, జూలై 3 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ అధికారుల్లో మానవత్వం ఉంటుందని నిరూపించారు నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ తహసీల్దార్. అనేక అనారోగ్య సమస్యలతో కొట్టుమిట్టాడుతూ నడవలేని స్థితిలో తన భూమి సమస్యను విన్నవించేందుకు లోలం గ్రామానికి చెందిన కన్న ముత్తన్న అనే రైతు ఆటోలో తహసీల్ కార్యాలయానికి వచ్చాడు. తన సమస్యను చెప్పుకునేందుకుకార్యాలయంలోనికి నడిచి వెళ్లేందుకు చేతకాకపోవడంతో ఆటోలోనే కూర్చుండిపోయాడు. ఈ విషయం తెలుసుకున్న తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్ ఖాన్ స్వయాన రైతు వద్దకు వెళ్లి సమస్యను తెలుసుకున్నారు. రైతు చెప్పిన విషయాలను తెలుసుకుని సంబంధిత కింది స్థాయి అధికారుల ద్వారా రికార్డులను తెప్పించి పరిశీలించారు. రైతు ద్వారా పూర్తి సమాచారాన్ని తీసుకుని సమస్య పరిష్కారానికి హామీ ఇవ్వడంతో రైతు సంతోషంగా వెనుదిరిగారు.






## బాలశక్తి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు
# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

**నిర్మల్, జూలై 3 (ప్రభాత సమాచారం)**
బాలశక్తి కార్యక్రమం కింద గురువారం సారంగాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గోపాల్ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్డిఎం మాట్లాడుతూ, విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే ఆర్థిక వ్యవస్థపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. బ్యాంకింగ్ వ్యవస్థ, సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు, పొదుపు అలవాట్లు వంటి అంశాలు ఆర్థిక అక్షరాస్యతలో భాగమని వివరించారు. బ్యాంకుల్లో వాడే వివిధ ఫారముల వాడుక, రుణాల ప్రక్రియ, సివిల్ స్కోర్ ప్రాముఖ్యత, విద్య, వాహనం, గృహ రుణాల అవసరాల గురించి విద్యార్థులకు వివరించారు. చిన్న వయస్సులో నుంచే చిన్నచిన్న పొదుపులను అలవాటు చేసుకొని భవిష్యత్తును ఆర్థికంగా నిర్మించుకోవాలని అన్నారు. సాంకేతిక యుగంలో ఆర్థిక నేరాల పెరుగుదల దృష్ట్యా అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైతే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ, మిషన్ సాధి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు సబిత, మౌనిక, ఉపాధ్యాయులు రామేశ్ గౌడ్, రాజేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.



## భార్యను హత్య చేసిన భర్త

**నెన్నెల, జూలై 3 (ప్రభాత సమాచారం)**
అనుమానమే పెనుభూతమై ఓ మహిళను బలి తీసుకున్న సంఘటన మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండలంలో గురువారం చోటుచేసుకుంది. నెన్నల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నెన్నల మండలం మెట్టుపల్లి గ్రామానికి చెందిన ముడిమడుగుల తులసి(35)ని తెల్లవారుజామున ఆమె భర్త ముడిమడుగుల తిరుపతి గొడ్డలితో దాడి చేసి హత్య చేశాడు. తెల్లవారుజామున ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో ఆమెపై ఈ దారుణం జరిగింది. ఈ ఘటనలో తులసీ అక్కడికక్కడే మృతి చెందింది. భార్య తులసిపై అనుమానం పెంచుకున్న తిరుపతి ఆమెపై కోపం పెంచుకున్నాడు. అది కాస్త ఆమెను అంతమొందించే వరకు దారితీసింది. ముడిమడుగుల తిరుపతి తాగుడుకు బానిసయ్యి పనిపాట లేకుండా ఇంట్లోనే ఖాళీగా ఉంటూ తరచూ భార్యతో గొడవకు దిగేవాడు. భర్త తాగుడుకి బానిస కావడంతో కుటుంబ పోషణ కష్టంగా మారింది. నేపథ్యంలో కుటుంబ పోషణ కోసం తులసి కూలి పనికి వెళ్తుండేది. ఈ క్రమంలో భార్యపై మరింత అనుమానం పెంచుకున్నాడు తిరుపతి. ఆమెను ఎలాగైనా చంపాలని స్కెచ్ వేశాడు. ఇంట్లోనే నిద్రిస్తున్న ఆమెపై గొడ్డలితో దాడి చేసి హతమార్చాడం గ్రామంలో కలకలం రేపింది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఘటనా స్థలాన్ని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ పరిశీలించారు. పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం

**బెల్లంపల్లి, జూలై 3 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ కాసిపేట గురుకులంలో గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వ హించారు. జనరల్ ఫిజీషియన్స్ డాక్టర్ యశ్వంత్ చంద్ర, డాక్టర్ వంశీ విద్యార్థులు పరీక్షించి అవసరమైన మందులను అందజేశారు. అలాగే ఆప్తమాలజిస్ట్ డాక్టర్ అంజయ్య విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు అరుణ సుందరి మాట్లాడుతూ... లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని దానిలో భాగంగానే విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించమన్నారు. ప్రిన్సిపాల్ ఊటూరి సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. వైద్య శిబిరం వల్ల విద్యార్థులు మరింత ఆరోగ్యంగా ఉండి చదువులో ఎలాంటి ఆటంకం లేకుండా ముందుకు వెళ్తారన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ ఆదర్శ వర్ధన్ రాజు, విమెన్ ఎంపవర్మెంట్




డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఎర్ర సువర్ణ, మెడికల్ కోఆర్డినేటర్ సిహెచ్ సుదర్శన్ సభ్యులు ప్రభాకర్, సమ్మయ్య, నరసయ్య మహేశ్వర్ రెడ్డి, జయ చందర్ తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి కృషి చేయాలి
## క్వాలిటీ జీఎం గోపాల్ సింగ్

**మందమర్రి, జూలై 3 (ప్రభాత సమాచారం)**
సింగరేణిలో నాణ్యమైన ఉత్పత్తిని సాధించి వినియోగదారులకు సకాలంలో అందజేయాలని బెల్లంపల్లి రీజియన్ క్వాలిటీ జనరల్ మేనేజర్ గోపాల్ సింగ్ అన్నారు. రీజియన్ క్వాలిటీ జీఎంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా గురువారం ఏరియా పర్యటనకు వచ్చిన ఆయనను ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్, ఏరియా అధికారులు కలిసి ఘన స్వాగతం పలికారు. అనంతరం జీఎం కార్యాలయంలో ఏరియా జీఎం, ఇతర అధికారులతో నాణ్యమైన బొగ్గు ఉత్పత్తితో పాటు పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా క్వాలిటీ జీఎం మాట్లాడుతూ... నాణ్యమైన బొగ్గు ఉత్పత్తిని సాధించి వినియోగదారులకు సకాలంలో రవాణా చేయడం సింగరేణి సంస్థ లక్ష్యమని, ప్రతీ ఒక్క కార్మికుడు లక్ష్య సాధన దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భూ శంకరయ్య, ఐఈడి ఎస్ఇ కిరణ్ కుమార్, ఏరియా సర్వే ఆఫీసర్ భుక్య దేశాయ్, క్వాలిటీ ఇంచార్జ్ ప్రదీప్‌లు పాల్గొన్నారు.



## ఇక ఆయన కళ్ళు సజీవం

**బెల్లంపల్లి, జూలై 3 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి పట్టణంలోని హనుమాన్ బస్తీకి చెందిన కందుకూరి తిరుపతి కళ్లను ఆయన కుటుంబ సభ్యులు ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రికి దానం చేశారు. తిరుపతి ఓ ఇంటిపై కప్పు సరిచేస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడ్డాడు. గమనించిన స్థానికులు మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వరంగల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. అతని కుటుంబ సభ్యుల ఆమోదంతో ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి ఆయన కళ్లను అందజేశారు.

## 'ఆరోగ్య పాఠశాల' కార్యక్రమం



**నార్నూర్, జూలై 3 (ప్రభాత సమాచారం)**
నార్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో గురువారం 'ఆరోగ్య పాఠశాల' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ, అలవాట్లలో మంచి మార్పులు తీసుకురావడానికి కార్యక్రమం చేపడుతున్నామని ప్రిన్సిపాల్ ప్రశాంత్ పేర్కొన్నారు. ఉపాధ్యాయులు కరీం, రాజేంద్ర ప్రసాద్, అయ్యుబ్‌వెంకటేశ్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజానికి పాటుపడాలి




**ఖానాపూర్, జూలై 3 (ప్రభాత సమాచారం)**
ప్లాస్టిక్ వినియోగాన్ని నిలిపివేయాలని లయన్స్ క్లబ్ ఆఫ్ ఖానాపూర్ సభ్యులు కోరారు. ప్లాస్టిక్ డే పురస్కరించుకొని గురువారం పట్టణంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ రహిత సమాజానికి పాటుపడాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధ్యక్షులు సాదుల వెంకట స్వామి, సెక్రటరీ రాజమల్ల రాజశేఖర్, క్యాషియర్ పిసర రామచందర్, కొండాడి శ్రీనివాసరావు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీలో చోటు కల్పించకపోవడం అవమానమే



## ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్

**ఇచ్చోడ, జూలై 3 (ప్రభాత సమాచారం)**
జిల్లా ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ కమిటీలో ఐదుగురు సభ్యులకు 3 ఎస్టికి, 2 ఎస్సీకి ఇచ్చారని, కానీ అందులో దళితులకు అవకాశం కల్పించకపోడం దళితులను అవమానించడమేనని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ అన్నారు. గురువారం ఆయన ఇచ్చోడ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు సాంఘిక అసమానతలతో నిత్యం ఏదో ఒకచోట కుల వివక్షకు,అన్యాయాలకు దౌర్జన్యాలకు, అవమానాలకు, ఈసడింపులకు, గురవుతున్నది క్రైమ్ గణాంకాల ప్రకారం మాదిగలే ఎక్కువ ఉంటారు.. మా వర్గాల పక్షాన ఆ యొక్క కమిటీలో చోటు కల్పించకుండా మా గొంతు వినిపించకుండా న్యాయం ఏ విధంగా చేస్తారో కలెక్టర్ గారు సమాధానం చెప్పాలన్నారు. ఇందులో ఎస్టీ, లంబాడి సామాజిక వర్గం వారికి కూడా అవకాశం రాలేదన్నారు. ఇకనైనా కమిటీలో అవకాశం కల్పించండి లేనిపక్షంలో కమిటీని పూర్తిగా రద్దు చేసి మరో మారు అందరికీ సామాజిక న్యాయం జరిగే విధంగా కమిటీని నియమించండి,, లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ గారి నేతృత్వంలో రాష్ట్ర మంత్రివర్యులకు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సుభాష్, మండల అధ్యక్షులు, రవి, సాయి, నాయకులు రాజు, విష్ణు, గంగన్న, ఎర్రన్న, పోశెట్టి, అనిల్, రవి, గంగయ్య పాల్గొన్నారు.



## రాముడిగా రణ్‌బీర్.. రావణుడిగా యశ్.. 'రామాయణ' ఫస్ట్ గ్లింప్స్ రిలీజ్

యుగాలు మారినా.. తరాలు మారినా.. విన్న ప్రతిసారీ భక్తిభావంతో ఓలలాడించే కావ్యం రామాయణం. ఇప్పడీ కథను బాలీవుడ్ 'రామాయణ' సినిమాగా మనముందుకు తెస్తోంది . నితేశ్ తివారీ దర్శకత్వంలో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ , సీతగా సాయి పల్లవి రావణుడిగా యశ్ నటించిన 'రామాయణ' గ్లింప్స్‌ను తాజాగా విడుదల చేసింది. "ముల్లోకాలను త్రిమూర్తులు పరిపాలిస్తున్నారు. బ్రహ్మ.. సృష్టించే దేవుడు; విష్ణువు.. రక్షించే దేవుడు; శివుడు.. అంతం చేయగలిగే దేవుడు. కానీ, వారు సృష్టించిన మూడు లోకాలపై ఆధిపత్యం కోసం ఎదురు తిరిగినప్పడు అన్ని యుద్ధాలను అంతం చేసే యుద్ధం ప్రారంభమైంది. 5వేల సంవత్సరాల నుంచి 2500 కోట్ల మంది ప్రజలు ఆరాధించేది. ఇది ఒక అమరమైన ఇతిహాసగాథ.. రామాయణం మన వాస్తవం.. మన చరిత్ర" అంటూ గ్లింప్స్‌ను పంచుకుంది. ఇక ఇందులో లక్ష్మణుడిగా రవి దుబే, హనుమంతుడిగా సన్నీ దేఓల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## దీపికా పదుకొణెకు అరుదైన గౌరవం..



భాషతో సంబంధం లేకుండా అలరిస్తుంటారు నటి దీపికా పదుకొణె తాజాగా ఆమెకు అంతర్జాతీయస్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. 'హాలీవుడ్ వాక్ ఆఫ్ ఫేమ్ స్టార్ 2026'కు ఎంపికయ్యారు ఈమేరకు హాలీవుడ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. మోషన్ పిక్చర్స్ విభాగంలో ఆమె ఈ ఘనతను సొంతం చేసుకున్నారు. ఈ గౌరవం దక్కించుకున్న తొలి భారతీయ నటి దీపిక కావడం విశేషం. హాలీవుడ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ తాజాగా వెల్లడించిన జాబితాలో డెమి మూర్, రాచెల్ మెక్‌ఆడమ్స్, ఎమిలీ బ్లంట్ వంటి హాలీవుడ్ తారలతో పాటు దీపిక పేరు కూడా ఉండడంతో అభిమానులు ఆనందిస్తున్నారు. హాలీవుడ్ వాక్ ఆఫ్ ఫేమ్ స్టార్ 2026కు 35 మంది ప్రతిభావంతులను ఎంపిక చేసినట్లు ఛాంబర్ తెలిపింది. వినోదరంగంలో గణనీయమైన కృషి చేసినందుకు గాను వీరిని ఎంపిక చేసినట్లు వెల్లడించింది.నటనతోనే కాకుండా తన స్పీచ్‌లతోనూ దీపికా పదుకొణె ఆకట్టుకుంటుంటారు. 2018లో టైమ్స్ మ్యాగజైన్ విడుదల చేసిన '100 మోస్ట్ ఇన్‌ఫ్లూయెన్షియల్ పీపుల్' (ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులు) జాబితాలోనూ ఆమె చోటు దక్కించుకున్నారు. అలాగే 2022లో ఫుట్‌బాల్ ప్రపంచకప్‌ను ఆవిష్కరించి ప్రపంచాన్ని ఆకర్షించారు. 2023లో జరిగిన ఆస్కార్ ప్రదానోత్సవంలో దీపిక 'ఆర్ఆర్ఆర్' చిత్రంలోని నాటునాటుని ఆడియన్స్‌కు పరిచయం చేశారు. 'దు యూ నో నాటు?' తెలియకపోతే ఇప్పుడు తెలుసుకుంటారు. 'ఆర్ఆర్ఆర్' చిత్రం నుంచి 'నాటు నాటు )' ఇదే..' అంటూ ఈ పాటను పరిచయం చేయడంతో వేదిక మొత్తం చప్పట్లతో మారుమోగింది.

## ఢీ అంటే ఢీ: వార్ 2



భారతీయ సినిమా హిస్టరీలో నెవ్వర్ బిఫోర్ అనిపించే కాంబినేషన్‌తో యష్ రాజ్ ఫిలింస్ రూపొందిస్తున్న 'వార్ 2' ఈ ఏడాది మోస్ట్ అవైటెడ్ కేటగిరీలో విడుదలకు సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. సౌత్ సూపర్ స్టార్ ఎన్టీఆర్, నార్త్ సూపర్ స్టార్ హృతిక్ రోషన్ కలయికలో అత్యంత భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ ఇది.'బ్రహ్మాస్త్ర' ఫేం అయాన్ ముఖర్జీ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. వార్ 2 లో ఎన్టీఆర్, హృతిక్ ఒకరికొకరు ఎదురు పడితే నువ్వా నేనా? అంటూ బాహాబాహీకి దిగుతారని, నెవ్వర్ బిఫోర్ అనిపించే ట్రీట్ అభిమానులకు అందిస్తున్నామని ఊరించారు తప్ప అసలు ఈ సినిమా కథాంశం ఏమిటన్నది ఇంతవరకూ లీక్ చేయలేదు.. విక్రమ్ పాత్రలో ఎన్టీఆర్ నటించాడు. ఏజెంట్ కబీర్ తో సమాన హోదా ఉన్న ఆఫీసర్ విక్రమ్. పరిస్థితులు అదుపుతప్పుతున్న క్రమంలో భారత స్పై ఏజెన్సీ అతడిని రంగంలోకి దించుతుంది. అతడు తన క్రూరమైన, రాక్షసత్వంతో కూడుకున్న టీమ్ తో ఆపరేషన్ లోకి దిగుతాడు. అదే క్రమంలో కబీర్ వర్సెస్ విక్రమ్ ఎపిసోడ్స్ ఎలుకా పిల్లి ఆట ఏమిటన్నది తెరపై చూడాల్సిందేనని సదరు వెబ్ సైట్ కథను లీక్ చేఇసంది. ఛేజ్‌లు, స్టంట్స్ తో పాటు రక్తపాతం భీభత్స వాతావరణం తెర్పై ఆవిష్కృతమైందని చెబుతున్నారు. యుద్ధ భూమిలో అత్యంత క్రూరమైనవాడిగా యంగ్ టైగర్ ఎన్టీఆర్ విరుచుకుపడుతుంటాడు. అతడిని చూస్తే టెర్మినేటర్ గుర్తుకు వస్తాడు! అంటూ ఫండగో తన కథనంలో వెల్లడించింది. మొత్తానికి వార్ 2లో హృతిక్ ని ఢీకొట్టే ధీటైన వాడిగా తారక్ ని అభిమానులు చూడబోతున్నారని ఈ కథనం రివీల్ చేసింది. వార్ 2 ఆగస్టు 14న స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా విడుదలవుతోంది. వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్ లో అత్యంత ప్రతిష్ఠాత్మక చిత్రంగా ఇది రూపొందుతోంది.



## శ్రీలీల మరోసారి సై అంటుందా?

కన్నడ ఇండస్ట్రీలో కెరీర్ ను స్టార్ట్ చేసిన శ్రీలీల, దర్శకేంద్రుడు రాఘవేంద్ర రావు దర్శకత్వంలో వచ్చిన పెళ్లి సందడి సినిమాతో టాలీవుడ్ కు పరిచయమయ్యారు. మొదటి సినిమాతోనే యాక్టింగ్, తన డ్యాన్సులతో ఆడియన్స్ ను ఎట్రాక్ట్ చేసిన శ్రీలీల ఆ తర్వాత రవితేజకు జోడీగా ధమాకా సినిమాలో నటించి బ్లాక్ బస్టర్ ను తన ఖాతాలో వేసుకున్నారు.ధమాకా తర్వాత శ్రీలీల వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. చిన్నా, పెద్దా తేడా లేకుండా ఎన్నో సినిమాల్లో నటించి తక్కువ టైమ్ లోనే స్టార్ హీరోయిన్ గా క్రేజ్ సంపాదించుకున్నారు. ప్రస్తుతం శ్రీలీల కేవలం టాలీవుడ్ లోనే కాకుండా బాలీవుడ్ లో కూడా సినిమాలు చేస్తున్నారు. స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ తో కలిసి బాలీవుడ్ ఎంట్రీకి రెడీ అయిన శ్రీలీల క్రేజ్ ఇప్పుడు ఓ రేంజ్ లో ఉంది.ఇవన్నీ ఒకెత్తయితే ఓ వైపు హీరోయిన్ గా బిజీగా ఉంటూనే పుష్ప2 సినిమాలో అల్లు అర్జున్ సరసన కిస్సిక్ సాంగ్ చేసి నేషనల్ వైడ్ పాపులైరయ్యారు శ్రీలీల. ఇంకా చెప్పాలంటే కిస్సిక్ సాంగ్ చేశాక శ్రీలీల క్రేజ్, మార్కెట్ మరింత పెరిగాయని చెప్పొచ్చు. ఆల్రెడీ పుష్ప2 లో చేసిన స్పెషల్ సాంగ్ తనకు మంచి గుర్తింపును ఇవ్వడంతో ఇప్పుడు శ్రీలీల మరో స్పెషల్ సాంగ్ చేయడానికి రెడీ అవుతున్నట్టు తెలుస్తోంది.యువ సామ్రాట్ అక్కినేని నాగ చైతన్య, విరూపాక్ష ఫేమ్ కార్తీక్ దండు కలయికలో ఓ మిస్టిక్ థ్రిల్లర్ రూపొందుతున్న సంగతి తెలిసిందే. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ ఉందని, ఆ సాంగ్ ను టాలీవుడ్ హ్యాపెనింగ్ హీరోయిన్ శ్రీలీలతో చేయించాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. ఒకవేళ నిజంగా శ్రీలీల ఈ సాంగ్ చేస్తే సినిమాకు ఈ సాంగ్ చాలా ప్లస్సయ్యే ఛాన్సుంది. మరి ఈ వార్తల్లో నిజమెంతన్నది తెలియాల్సి ఉంది.

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

### కుమ్రంభీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్, జూలై 3 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే సూచించారు. గురువారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం బాబాపూర్ గ్రామంలోని తెలంగాణ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలను జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి నదీం అహ్మద్‌తో కలిసి వంటశాల, నిత్యావసర సరుకుల నాణ్యత, బియ్యం నిల్వలు, వండిన ఆహారాన్ని, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, వంట సరుకులను క్రమపద్ధతిలో అమర్చుకొని వంటలు వినియోగించాలని తెలిపారు. ప్రతిరోజు మెనూ ప్రకారం విద్యార్థినులకు పోషకాహారం అందించాలని, విద్యార్థినులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. గురుకుల పాఠశాల భవనం, ఆవరణ పరిశుభ్రంగా ఉండే విధంగా పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారికి అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని సూచించారు. తరగతిలో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించాలని ఆదేశించారు. అనంతరం ఉపాధ్యాయులు, అధికారులు, విద్యార్థులతో కలిసి వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. పాఠశాల ఆవరణలోని ఖాళీస్థలాల్లో పండ్ల మొక్కలు, పూల మొక్కలు నాటి సంరక్షించాలని, బెండకాయ, వంకాయ, బీరకాయ, టమాట ఇతర మొక్కలు నాటాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.



## విద్యార్థులకు డిక్షనరీల పంపిణీ

**నిర్మల్, జూలై 3 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సారంగాపూర్ మండలంలోని గోపాల్పేట ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గురువారం మెటీరియల్ అందజేశారు. విద్యార్థులకు నోటు పుస్తకాలతో పాటు ఇంగ్లీష్ డిక్షనరీలను అందించి మంచి మార్కులు సాధించే వారికి బహుమతులు ఇస్తామని లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ ప్రకటించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

### మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలును

## పరామర్శించిన బీజేపీ నాయకులు



**మందమర్రి, జూలై 3 (ప్రభాత సమాచారం)**

మందమర్రిలో ఇటీవల అనారోగ్యానికి గురైన చెన్నూరు మాజీ శాసనసభసభ్యులు నల్లాల ఓదెలును గురువారం బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్ వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. వారితో పాటు మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి అందుగుల శ్రీనివాస్, సీనియర్ నాయకులు దేవరనేని సంజీవరావు, మందమర్రి పట్టణ అధ్యక్షులు సప్పిడి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

### సబ్సిడీ విత్తనాలను

## సద్వినియోగం చేసుకోవాలి



**కాగజ్‌నగర్, జూలై 3 (ప్రభాత సమాచారం)**

సబ్సిడీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ సూచించారు. గురువారం మండలంలోని చారిగాం గ్రామంలో జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా కంది, జొన్న విత్తనాలను 100% రాయితీపై రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం అందజేస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు పంటలపై నానో ఎరువులను వినియోగించుకోవాలని తెలిపారు. ఎరువులు అవసరం ఉన్న రైతులు పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు తీసుకొనిరావాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జిల్లాలో యూరియా కొరత లేదు

**ఆదిలాబాద్, జూలై 3 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లాలో డిఏపి, యూరియాలో ఎలాంటి కొరతలేదని రైతులు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. జైనథ్ ప్రాథమిక సహకార సంఘం కేంద్రాన్ని గురువారం కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ బాలూరి గోవర్ధన్ రెడ్డి కలెక్టర్ కు శాలువ కప్పి స్వాగతం పలికారు. అనంతరం డిఏపి, యూరియా పంపిణీ వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్ రికార్డులను పరిశీలించారు.

### 18 కాటున్ల దేశీదారు

## మద్యం ధ్వంసం



**రెబ్బెన, జూలై 3 (ప్రభాత సమాచారం)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వద్ద గురువారం దేశిదారు మద్యం బాటిళ్లు ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ ఇన్‌చార్జి సీఐ రమేష్ కుమార్ తెలిపారు. ఎన్నికల సమయంలో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పట్టుబడిన 18 కాటన్ల దేశిదారు బాటిళ్లను పగలగొట్టిన అనంతరం జేసీబీ సాయంతో పూర్తిగా ధ్వంసం చేశామన్నారు. మండలంలోని ప్రగతి నగర్ ప్రాంతంలో తనిఖీలు నిర్వహించగా మూడు లీటర్ల నాటు సారాతో ఒకరిని పట్టుకుని సీజ్ చేసి అతనిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్, కానిస్టేబుళ్లు కమలాకర్, మమత, విజయలక్ష్మి ఉన్నారు.

### 1116 మంది కళాకారులచే

## 30 గంటల ప్రదర్శన

**బెల్లంపల్లి, జూలై 3 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జేబీ కల్చర్ ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో వరంగల్లో నిర్వహించే తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అండ్ తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్ కోసం నిర్వహించే సకల కళల సంబురాల జాతర పోస్టర్ ను మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రాంచందర్ గురువారం ఆవిష్కరించారు. ఈనెల 12, 13 తేదీలలో కార్యక్రమం జరుగుతుందని ఆయనపేర్కొన్నారు. 1116 మంది కళాకారులచే 30 గంటల ప్రదర్శన కార్యక్రమం నిర్వహిస్తారన్నారు.





## బెల్లం, పటిక, వాహనాలు స్వాధీనం

**కాగజ్‌నగర్, జూలై 3 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ ఎక్సైజ్ అధికారులు గురువారం చింతలమానేపల్లిలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. దాడులలో 10 లీటర్లు నాటుసారా, 1800 కిలోల పటిక, 100 కిలోల బెల్లం, రెండు వాహనాలు స్వాధీనం చేసుకు న్నారు. 200 లీటర్ల బెల్లంపానకం ధ్వంసం చేశారు. ఇద్దరిపై కేసు నమోదు చేశారు. పట్టుబడిన ముడిసరకుల విలువ లక్ష రూపాయలు ఉంటుందని ఎక్సైజ్ సీఐరవి తెలిపారు.

### వృద్ధాశ్రమాన్ని సందర్శించిన

## బెటాలియన్ సిబ్బంది




**ఆదిలాబాద్, జూలై 3 (ప్రభాత సమాచారం)**

కుటుంబాలు సంతోషంగా, సాఫీగా సాగాలంటే తల్లితండ్రులు, భార్యను సమానంగా చూడాలని యాపల్గూడ పోలీసు రిజర్వ్ బెటాలియన్ ఆర్ఎస్ఐ గోపి అన్నారు. గురువారం ఆదిలాబాద్‌లోని వృద్ధాశ్రమంలో బెటాలియన్ శిక్షణను పురస్కరించుకుని సామాజిక కార్యక్రమాలను చేపట్టారు. వృద్ధులకు నిత్యావసరాలు, పండ్లను పంపిణీ చేసి వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వృద్ధాశ్రమానికి తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

## బకాయిలు విడుదల చేయాలి

**ఆసిఫాబాద్, జూలై 3 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర వ్యాప్తంగా బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా నడుస్తున్న ఎస్సీ, ఎస్టీ పాఠశాలలకు పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని కేవిపియస్ కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్ కోరుతూ గురువారం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దౌత్రేకు వినతిపత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పాఠశాలల నిర్వహణకు నిధులు కేటాయించి డిమాండ్ చేశారు.



## జూలై 9న కార్మిక, కర్షక సమ్మెను జయప్రదం చేద్దాం




**ఆసిఫాబాద్, జూలై 3 (ప్రభాత సమాచారం)**

కుమురం భీం జిల్లా ఆసిఫాబాద్ లోని సిపిఎం కార్యాలయంలో దేశ వ్యాపిత సమ్మెను జయప్రదం చేయడం కోసం జాయింట్ యాక్షన్ సమావేశం నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్, సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాజేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని జిల్లా కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు, శతాబ్ది కాలం నుంచి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను సవరించి, కొన్నింటినీ రద్దుచేసి యజమానులకు ఎన్డీఎ ప్రభుత్వం తీసు కొస్తున్న నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని కోరుతూ జూలై 9 జరిగే సమ్మెలో జిల్లా అన్ని రకాల కార్మికులుపాల్గొని జయప్రదం చేయాలని, కేంద్ర ప్రభుత్వం 8 గంటల పని విధాన్ని పని దినాన్ని 12 గంటలకు పొడిగించడం, సంఘం పెట్టుకొని సంఘటితంగా పోరాడే రాజ్యాంగవు హక్కును కాదనడం తదితర అనేక కార్మిక వర్గానికి నష్టం కలిగించే నాలుగు కార్మిక కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జూలై 9న జరిగే దేశవ్యాప్త కార్మిక కర్షక జాతీయ సమ్మెలో కొమురం భీమ్ జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు చేయాలని కోరారు. కార్మిక కర్షక సమ్మెతో నైనా ప్రభుత్వాలు దిగివచ్చి కార్మికులను కట్టు బానిసత్వంలోకి నెట్టే నాలుగు కార్మిక కోడ్లను వెంటనే రద్దు చేయాలని, కార్మిక హక్కులను కాపాడాలని కోరారు.ఈ సమావేశంలోఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు పిడుగు శంకర్, సత్తయ్య పాల్గొన్నారు.

# యూరియా, డీఏపీ కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా





ఆదిలాబాద్, జూలై 3 (ప్రభాత సమాచారం) ఆదిలాబాద్ జిల్లాలో డీఏపీ, యూరియా కొరత లేదని రైతు లు ఎలాంటి ఆందోళన చెందవద్దని కలెక్టర్ రాజర్షి షా అ న్నారు. కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్య లు తీసు కుంటామని హెచ్చరించారు. జైనథ్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ని జిల్లా కలెక్టర్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా డీఏపీ, యూరియా పంపిణీ వివరాలను అడిగి తెలుసుకుని, స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. ఎరువులు ప్రస్తుతం నిలువ ఉన్న యూరియా, డీఏపీ ని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుం డా సకాలంలో పంపిణీ చే యాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో పిఎసిఎస్ చైర్మన్ బాలూరి గోవర్ధన్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి జంగమ్మర్, సీఈఓ గంగన్న, పలువురు అధికారులు, రైతులు ఉన్నారు. అనంతరం జైనథ్ కేజీబీవీ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించే ఆహారం వివరాలు, వంటగది, తదితర పరిశీ లించారు. అనంతరం విద్యార్థులతో భోజనం చేస్తూ ముచ్చ టిస్తూ బాగా చదువుకోవాలని మళ్ళీ కేజీబీవి సందర్శించి నప్పుడు మీరు నేర్చుకున్న అభ్యాస సామర్థ్యాల పై, ఇంగ్లీష్ లో మాట్లాడడం, చదవడం పై అడిగి తెలుసు కుంటానని అన్నారు. చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించి, ఆరోగ్య పాఠశాలలో పొందుపరిచిన ఆరు సూత్రాల పై అవగాహన చేసుకోవాలని విద్యార్థులకు తెలిపారు.



# ఇన్‌స్పైర్ నామినేషన్లకు శిక్షణ

ఆసిఫాబాద్, జూలై 3 (ప్రభాత సమాచారం) ఇన్‌స్పైర్ నామినేషన్ల శిక్షణ కార్యక్రమాన్ని గురువారం జిల్లా కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా పరీక్షల సహాయ కమిషనర్ ఉదయబాబు మాట్లా డుతూ... సెప్టెంబర్ 30వ తేదీలోపు విద్యార్థుల ఇన్స్పైర్ నామి నేషన్లు పూర్తి చేయాలని సూచించారు. ఫైనాన్స్ అండ్ అకౌం ట్స్ అధికారి దేవాజీ మాట్లాడుతూ... నామినేషన్ల సంఖ్యతో పాటు నాణ్యతపై దృష్టి సారించి, మెరుగైన ఆలోచనలకు ప్రో త్సాహం ఇవ్వాలని చెప్పారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెం పొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. జిల్లా సైన్స్ అధికారి కటకం మధూకర్ మాట్లా డుతూ... ప్రతి పాఠశాలలో ముందుగా ఐడియా కాంపిటీషన్ నిర్వహించి, నాణ్యమైన ఐదు ఆలోచనలను ఎంపిక చేయాలని సూచించారు. ఎంపికైన ఐదుగురు విద్యార్థుల బ్యాంక్ ఖాతాలను ఓపెన్ చేసి, వారి వివరాలను ఇన్‌స్పైర్ మానక్ ఆప్‌లో అప్‌లోడ్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఉపా ధ్యాయులు రేపు, జూలై 4న ఉమ్మడిగా ఐడియా కాంపిటీషన్ నిర్వహించాలని నిర్ణయించారు. పదవ తరగతి, ఇంటర్మీడియ ట్ విద్యార్థులనూ ఇన్‌స్పైర్ నామినేషన్లకు ఎంపిక చేయవచ్చని తెలిపారు. రిసోర్స్ పర్సన్స్ మామిడాల తిరుప తయ్య, దుర్గా దాస్‌లు ఇన్‌స్పైర్ నామినేషన్స్ గురించి వివరించారు.





## ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి

# వాటిని సంరక్షించాలి

మందమర్రి, జూలై 3 (ప్రభాత సమాచారం) పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు విరి విగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్ రాజేశ్వర్ కోరారు. మండలంలోని పొన్నారం గ్రామపంచాయతీలో వన మహోత్సవంలో భాగంగా ఇంటింటికి ఆరు మొక్కలు పంపిణీ చేసి మాట్లాడారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణం పరిరక్షించడంతో పాటు పచ్చదనం పెంపొందుతుందన్నారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి పరి సరాలలో విరివిగా మొక్కలు నాటి వాటిని సం రక్షించాలని కోరారు. మనం మొక్కలు నాటడంతో పాటు ఇతరులతో కూడా మొక్కలు నాటించే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ సునీత, హౌసింగ్ ఏఈ జోష్న, పం చాయతీ కార్యదర్శి హరీష్, ఈజీఎస్ టిఏ రాజమల్లు, ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఈద లింగయ్య, కాంగ్రెస్ నాయకులు మాసు సంతోష్ కుమార్, బేర సమ్మయ్య, గ్రామస్తులు రాజమణి, సమ్మక్క, అంజయ్య, వెంకన్న పాల్గొన్నారు.

# 'ఆర్ఎల్‌సి శ్రీధర్‌ను విధుల నుంచి తప్పించాలి'



జైనూర్, జూలై 3 (ప్రభాత సమాచారం) ఇటీవల నూతనంగా ఆసిఫాబాద్ జిల్లా మైనార్టీ గురుకులనికి నియమించబడిన ఆర్ఎల్‌సి శ్రీధర్‌ను ఆసిఫాబాద్ జిల్లా నుండి తప్పించాలని మైనారిటీ నాయకులు కోరారు. ఈ మేం కు గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, మైనార్టీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి నదీమ్ అహేమద్ లను వేరు వేరు గా వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా నియమిచబడిన ఆర్ ఎల్ సి శ్రీధర్ అక్రమాలకు పాల్పడే వ్యక్తిని ఫిర్యాదులో పేర్కొన్నారు, గతంలో ఆయన ఇక్కడ ఆర్ ఎల్ సి గా పని చేసారని ఆ సమయంలో చాలా అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నప్పటికీ ఆయనను మళ్ళీ ఆసిఫాబాద్ జిల్లా కు నియమించడం సారి కాదు అన్నా రు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు దృష్టి సారించి శ్రీధర్‌ను ఆసిఫాబాద్ ఆర్ఎల్‌సి నుంచి తప్పించాలన్నారు. ఫిర్యాదు ఇచ్చిన వారిలో షన్ రైస్ ఫౌండేషన్ స్థాపకులు షేక్ జమీల్, మండల మాజీ కో-అప్షన్ సభ్యుడు ఫేరోజ్ ఖాన్ ఉన్నారు.



# ఆదివాసీల అరెస్టు అమానుషం

జన్నారం, జూలై 3 (ప్రభాత సమాచారం) ఆదివాసుల అక్రమ అరెస్టులు అమానుషమని సీఐటీ యూ జన్నారం మండల అధ్యక్షుడు అంబటి లక్ష్మణ్, నా యకులు రాజన్న పేర్కొన్నారు. గురువారం మండలం లోని తపాలాపూర్లో ఆదివాసి గూడెంలో పర్యటించారు. మండలానికి చెందిన ఆదివాసీ నాయకుడు ఆత్రం రాజుతోపాటు ఆయన ఇద్దరు కుమారులు రవికుమార్ సుధాకర్ లను ఫారెస్ట్ అధికారులు అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపడం సరికాదన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని, లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు.

## ప్రభుత్వం స్థలం

# గుర్తించాలని వినతి

### కలెక్టర్‌ను కలిసిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ సాధన కమిటీ నాయకులు

ఖానాపూర్, జూలై 3 (ప్రభాత సమాచారం) యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఖానాపూర్ లోనే ఏర్పాటు చేయాలని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల సాధన కమిటీ సభ్యులు గురువారం కలెక్టర్ అభిలాష అభినవ్‌ను కలిశారు. ఖానాపూర్‌లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు అయ్యే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సాధన కమిటీ నాయకులు నందిరామయ్య, పుప్పాల ఉపేందర్, ఆకుల శ్రీనివాస్, అంకం మహేందర్, రవితేజ, ఎనుగందుల నారాయణ, బీసీ రాజన్న, సుమిత్, రాజు, శ్రావణ్, బాపన్న, రవీందర్ తదితరులు ఉన్నారు.



# నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవాలి

## అదనపు కలెక్టర్ దీపక్ తివారి

ఆసిఫాబాద్,జూలై 3 (ప్రభాత సమాచారం) అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇళ్లను నిబంధనల ప్రకారం నిర్మించుకోవాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి సూచించారు. గురువారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం గోవిందాపూర్ గ్రామంలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన నిరుపేదలకు గూడు కల్పిస్తుందని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటిని నిర్మించుకునే విధంగా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని బేసిమెంట్ స్థాయి వరకు పూర్తయిన నిర్మాణాలకు సంబంధిత బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరగా చేయాలని సూచించారు. అనంతరం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, వంట పాత్రలను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో కూడిన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందని తెలిపారు. ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సదరం శిబిరాన్ని సందర్శించి దివ్యాంగులకు అందిస్తున్న సేవలు, శిబిరం నిర్వహణ తీరును పరిశీలించారు. సదరం శిబిరానికి హాజరైన వారికి అవసరమైన పరీక్షలు నిర్వహించి పారదర్శకంగా ధ్రువపత్రాలు జారీచేయాలని ఆదేశించారు. ఆయన వెంట సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.



# సమష్టి కృషితోనే మెరుగైన ర్యాంకు కలెక్టర్ వెంకటేశ్ దోత్రే

అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేత
తిర్యాణి ఆస్పిరేషనల్ బ్లాక్ జాతీయ స్థాయిలో ఐదు, దక్షిణాది రాష్ట్రాల్లో మొదటి ర్యాంకు



ఆసిఫాబాద్, జూలై 3 (ప్రభాత సమాచారం)

అధికారులు, సిబ్బంది సమష్టి కృషితో తిర్యాణి ఆస్పిరేషనల్ బ్లాక్ జాతీయ స్థాయిలో ఐదు, దక్షిణాది రాష్ట్రాల్లో మొదటి ర్యాంకు సాధించిందని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే తెలిపారు. జిల్లా కేంద్రంలో గురువారం జిల్లా అధికారులు, తిర్యాణి మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ తిర్యాణి ఆస్పిరేషనల్ బ్లాక్ ర్యాంకు సాధించడంతో క్షేత్రస్థాయిలో పనిచేసే పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ, ఆరోగ్య కార్యకర్తలు, సూపర్వైజర్లు, ఆశ కార్యకర్తలు, ఆయాల కృషి ఉందన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా సంఘాలు, మహిళల రివాల్వింగ్ ఫండ్, గర్భిణులకు పోషకాహారం అందించడం, శారీరక, మానసిక ఎదుగుదల లోపం ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించడం, విద్యా రంగ అభివృద్ధి, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో భూసార పరీక్షలు, భూ ఆధార్ కార్డుల జారీ వంటి అంశాల్లో వందశాతం అభివృద్ధి సాధించాలని ఆదేశించారు. అనంతరం జాతీయస్థాయి ర్యాంకు సాధించడంలో కృషి చేసిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రమాదేవి, డీఆర్డీవో దత్తారావు, డీఎంహెచ్ఓ సీతారాం, జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, డీపీవో భిక్షపతి, ఎంపీడీవో మల్లేశ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## గత ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం

ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్, జూలై 3 (ప్రభాత సమాచారం)

గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఆదిలాబాద్‌లోని పలు వార్డుల్లో కనీస మౌలిక సౌకర్యాలు కరువయ్యాయని ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆరోపించారు. దీంతో వర్షాకాలంలో రోడ్లు, మురికి కాలువలు సరిగ్గా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మరోవైపు మున్సిపల్‌లో ఇటీవల విలీనమైన వార్డుల పరిస్థితి మరింత ఘోరంగా ఉందన్నారు. ఈ మేరకు గురువారం మున్సిపల్ పరిధిలోని టైలర్స్ కాలనీ ఎమ్మెల్యే పర్యటించి అక్కడి పరిస్థితిపై ఆరా తీశారు. మున్సిపల్ కమిషనర్ రాజు, బీజేపీ నాయకులతో కలిసి కాలనీలో కాలినడకన తిరుగుతూ ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక తెలంగాణ వస్తే అభివృద్ధి జరుగుతుంది అని ఆశించినప్పటికీ ఏ మాత్రం అభివృద్ధి జరగలేదని ఎమ్మెల్యే ఆరోపించారు. రోడ్లు అన్ని గుంతలుగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రోడ్లు, మురికాల్వలు, వార్డుల అభివృద్ధి తోపాటు మౌలిక సదుపాయాల కల్పనకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట బీజేపీ నాయకులు లాలా మున్నా, ఆకుల ప్రవీణ్, కృష్ణ యాదవ్, గటిక క్రాంతి, శరత్ ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



జైనూర్, జూలై 3 (ప్రభాత సమాచారం)

సిర్పూర్ (యు) మండలం రాఘపూర్ గ్రామ పంచాయతీ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మే త విశ్వనాత్ ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ వినతి పత్రం అందజేశారు సిర్పూర్ (యు) మండలంలోని గ్రామపంచాయతీ తొలి విడతలో మంజూరైన లబ్ధిదారులకు మంజూరు అందజేసి అనంతరం మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డికి, ప్రజా ప్రభుత్వానికి ఎళ్ల కాలం రుణపడి ఉంటాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లక్ష్మీబాయి సుదర్శన్ గ్రామస్తులు ఉన్నారు.

## ఎన్నికల నిర్వహణలో బీఎల్వోలు కీలకం

ఆసిఫాబాద్, జూలై 3 (ప్రభాత సమాచారం)

ఎన్నికల నిర్వహణలో బూత్ లెవెల్ అధికారుల పాత్ర కీలకమని ఆర్డీఓ లోకేశ్వరరావు అన్నారు. గురువారం రెబ్బెన మండల కేంద్రంలో చీఫ్ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు నిర్వహించిన శిక్షణ శిబిరంలో ఆయన మాట్లాడారు. గ్రామపంచాయతీ ఎంపీటీసీ, జడ్పీటిసి, ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికలు ఏవైనా బూత్ లెవెల్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించడంతోనే ఓటరు జాబితా రూపకల్పన పకడ్బందీగా అవుతుందన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో ఓటరు జాబితాలో నూతన ఓటర్ల నమోదు, ఓట్ల తొలగింపు అనేక అంశాలపై బీఎల్వోకు పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. ఓటర్ జాబితాకు సంబంధించిన ఫామ్ నింపడంతో పాటు ఆన్లైన్ చేయించడంలోనూ ఎలాంటి తప్పులు లేకుండా వ్యవహరించాలని సూచించారు.

## ఖైదీలకూ హక్కులు ఉంటాయి : నిర్మల్ జిల్లా జడ్జి శ్రీవాణి



నిర్మల్, జూలై 3 (ప్రభాత సమాచారం)

ప్రతి పౌరుడు మాదిరిగానే జైల్లో ఉన్న ఖైదీలలో కూడా రాజ్యాంగం కొన్ని హక్కులను కల్పించబడిందని వాటిని సద్వినియోగం చుకోవాలని జిల్లా జడ్జి శ్రీవాణి అన్నారు. గురువారం పట్టణంలోని జైలు సందర్శించి ఖైదీలకు న్యాయవిజ్ఞానంపై అవగాహన కల్పించారు. ఆర్థిక స్తోమత లేని ఖైదీలకు ఉచిత న్యాయం అందించడానికి సిద్ధంగా ఉందని ఖైదీలు సత్ప్రవర్తనతో ఉండాలని సూచించారు. అనంతరం వంటకాలను పరిశీలించారు. ఖైదీలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ ఫీ చైర్మన్ రాధిక సిబ్బంది పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ టార్చ్ లైట్‌తో వైద్యం



మంచిర్యాల, జూలై 3 (ప్రభాత సమాచారం)

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కరెంటు సమస్యతో విలవిలలాడుతోంది. టార్చ్ లైట్లు, సెల్‌ఫోన్‌ల వెలుతురులో సిబ్బంది వైద్యం చేస్తున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. గురువారం రాత్రి విద్యుత్ లో అంతరాయం ఏర్పడింది. సమయానికి జనరేటర్‌లో సాంకేతిక లోపం ఏర్పడడంతో దాదాపు 20 నిమిషాల పాటు కరెంటు రాలేదు. దీంతో పేషెంట్‌లు, సిబ్బంది ఇబ్బందులకు గురయ్యారు. మంచిర్యాల ప్రభుత్వ హాస్పిటల్లో ఇది ఏదో ఈ ఒక్కరోజు ఏర్పడ్డ సమస్య కాదు.. నిత్యం వెంటాడుతున్న సమస్యే. అయినా శాశ్వత పరిష్కారం కోసం అధికారులు పట్టించుకోవడం లేదని ఆస్పత్రికి వచ్చిన రోగులు వాపోతున్నారు. పక్క జిల్లాల నుండి నిత్యం రోగులు ఈ హాస్పిటల్‌కు చికిత్స కోసమని వస్తుంటారు. అలాంటి హాస్పిటల్‌లో కరెంట్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే సమయానికి స్పందించే వారే లేరంటు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎమర్జెన్సీ, వెంటిలేటర్‌లపై ఎవరైనా పేషంట్‌లు ఉంటే వారి ప్రాణాలు గాలిలో కలవాల్సిందేనా స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

## ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కేసులు



కెరమెరి, జూలై 3 (ప్రభాత సమాచారం)

రైతులకు ఎరువులు, విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే డీలర్లపై కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ అన్నారు. కెరమెరి మండల కేంద్రంలోని పలు విత్తనాలు, ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి స్టాకు రిజిస్టర్లు, గోదాంలు, తూకం యంత్రాలు, రసీదు పుస్తకాలను పరిశీలించారు. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వ గుర్తింపు కలిగిన ఎరువులు, విత్తనాలు నిర్దేశించిన ధరలకు మాత్రమే విక్రయించాలని సూచించారు. దుకాణం ముందు స్టాకు నిల్వ, ధరల పట్టిక వివరాలు తప్పనిసరిగా ప్రదర్శించాలని, యూరియా, డీఏపీ, ఇతర మందులు, విత్తనాలను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలని ఆదేశించారు. ప్రతిరోజూ స్టాకు వివరాలను సమర్పించాలని, జిల్లాలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా, డీఏపీ కొరత లేకుండా వ్యవసాయ శాఖ అధికారులు పర్యవేక్షించాలన్నారు. నిషేధిత విత్తనాలు, ఎరువుల విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుడు వెంకటి, తహసీల్దార్ భూమేశ్వర్, ఏవో యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు సహకరించాలి



ఉట్నూర్, జూలై 3 (ప్రభాత సమాచారం)

పట్టణంలోని ప్రతీ ఒక్కరు పోలీసులకు సహకరించాలని ఉట్నూర్ సీఐ ప్రసాద్ అన్నారు. గురువారం ఎస్సై ప్రసాద్‌ను హస్నాపూర్ గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో హస్నాపూర్ గ్రామస్తులు జాదవ్ అజయ్ కుమార్, జాదవ్ వసంత్, గోప్లే న్యాను, రాథోడ్ యువరాజ్, రాథోడ్ మహేందర్ నాయక్, తదితరులు ఉన్నారు.



## కమిషనరేట్‌కు జాతీయ స్థాయిలో పేరు తేవాలి

సీపీ అంబర్ కిషోర్‌ఝా

మంచిర్యాల, జూలై 3 (ప్రభాత సమాచారం)

రాష్ట్ర, జాతీయస్థాయిలో రామ గుండం కమిషనరేట్‌కు కాళేశ్వరం జోన్‌కు మంచి పేరు తీసుకురావాలని రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా అన్నారు. పోలీసు కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో కాళేశ్వరం జోన్ స్థాయి పోలీసు డ్యూటీ మీట్ 2వ రోజు పలు అంశాలపై అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఆర్మ్డ్ రిజర్వు విభాగాలైన డాగ్‌స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టీం పని తీరును ఆయన పరిశీలించారు. జాగిలాలు నేర స్థలంలో బాంబులను, గంజాయి వంటి మాదక ద్రవ్యాలను ఏ విధంగా గుర్తిస్తాయని, డాగ్ హ్యాండ్లర్ ప్రత్యేకంగా చూపించారు. అనుమానాస్పదమైన, ప్రమాదకరమైన ఇనుప వస్తువులను ఏ విధంగా నిర్వీర్యం చేయాలనే దానిపై సిబ్బందికి చూపించారు. ప్రతిభ, సామర్థ్యం ఆధారంగా రాష్ట్రస్థాయిలో వరంగల్ పోలీసు కమిషనరేట్‌లో నిర్వహించబడే తెలంగాణ రాష్ట్ర 2వ పోలీసు డ్యూటీ మీట్‌లో ఎంపిక చేశారు. ఎంపికైన కాళేశ్వరం జోన్ తరుపున, రాష్ట్ర తరుపున ప్రాతినిధ్యం వహించి కమిషనరేట్‌కు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్ పాల్గొన్నారు.

## నిర్మల్ డీసీసీ అధ్యక్షుడికి మంత్రి జూపల్లి పరామర్శ

నిర్మల్, జూలై 3 (ప్రభాత సమాచారం)

అస్వస్థకు గురై సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు, నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కూచాడి శ్రీహరి రావును ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు గురువారం పరామర్శించారు. ప్రస్తుతం ఆరోగ్యం ఎలా ఉందని వాకబు చేశారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.






# జీవో 49పై.. ఏం చేద్దాం..!

## తర్జనభర్జన పడుతున్న సర్కారు





■ హైదరాబాద్‌లో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ■ మంత్రులు, అధికారుల సమాలోచనలు

(ప్రభాత సమాచారం ప్రత్యేక ప్రతినిధి)

పులుల సంరక్షణ కోసం కుమ్రం భీం కాంజర్వేషన్ రిజర్వ్ పేరిట కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో టైగర్ కారిడార్ ఏర్పాటు చేసే లక్ష్యంతో ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 49 పై ఆదివాసుల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుండడంతో ప్రభుత్వం పునరాలోచనలో పడింది.గురువారం హైదరాబాద్ సెక్రటేరియట్ లో రాష్ట్ర అటవీ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధ్యక్షతన ఉన్నత స్థాయి సమావేశం జరిగింది.సమావేశంలో రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు,పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్‌తో పాటు అటవీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో టైగర్ జోన్ కారిడార్ ఏర్పాటు, జివో 49 రద్దు అంశంతో పాటు వివిధ అంశాలపై చర్చించారు.త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలసి, ఓ కమిటీని ఏర్పాటు చేసి చర్చలు ఈ అంశం పై చర్చలు జరుపాలని నిర్ణయించారు. పులుల కాంజర్వేషన్ రిజర్వ్ ఏర్పాటు చేస్తే ఆదివాసుల భూములను ప్రభుత్వం లాక్కొనే పరిస్థితి లేదని అవి కేవలం అపోహలే నని ప్రభుత్వ ప్రతినిధులు స్పష్టం చేస్తుండగా ఆదివాసులు మాత్రం తమను అడవి నుంచి దూరం చేసే కుట్ర జరుగుతుందని ఆందోళన చెందుతున్నారు. ఆదివాసులకున్న అనుమానాలను దూరం చేసేందుకు ఇటీవల ఉట్నూర్ లో జిల్లా ఇంచార్జి మంత్రి,అబ్కారీ శాఖ మంత్రి జూపెల్లి కృష్ణారావు ఆదివాసీ సంఘాలతో సమావేశమై ఆదివాసుల అభిప్రాయాలు విన్నారు. అయితే ఆదివాసీ నాయకులు మాత్రం జీవో రద్దు చేయాల్సిందే నని పట్టు బట్టరు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆదివాసులకు మేలు చేసేలా నిర్ణయం తీసుకొంటామని హామీ ఇచ్చారు.ఆయన ఇచ్చిన హామీ మేరకు గురువారం హైదరాబాద్ లో ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేసి జీవో 49 అమలు సాధ్య సాధ్యాలపై చర్చించారు.

# జీవో 49 రద్దు చేయాల్సిందే..!

■ అటవీశాఖ అధికారులు పోడు భూముల్లో మొక్కలు నాటడం నిలిపివేయాలి

■ ఆదివాసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానం

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

కుమ్రం భీమ్ కంజర్వేషన్ రిజర్వ్ ఏర్పాటు కోసం తీసుకొచ్చిన జీవో 49 ను రద్దు చేయాల్సిందే నని ఆదివాసి సంఘాలు డిమాండ్ చేసాయి. గురువారం ఉట్నూర్ లో వివిధ ఆదివాసీ సంఘాలు నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో కొమ్రం భీం కంజర్వేషన్ రిజర్వ్ ఏర్పాటును సంఘాల నాయకులు వ్యతిరేకించారు. ఆదివాసులను అడవుల నుంచి దూరం చేసేందుకు జరుగుతున్న కుట్రగా అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం జిఓ 49 ను రద్దుచేసి, హరితహారం పేరిట పోడు భూముల్లో మొక్కలు నాటడాన్ని ఆపివేయాలని డిమాండ్ చేసారు. మంత్రి సీతక్కను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రిగా కొనసాగించాలని, గిరిజన సంక్షేమ శాఖను ఆమెకు అప్పగించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మాణం చేసారు. ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి 20 ఆదివాసి సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. గిరిజన చట్టాలపై పూర్తి అవగాహన ఉన్న రాష్ట్ర మంత్రి సీతక్కను ఇన్చార్జి మంత్రిగా తొలగించడంతో ఆదివాసి జిల్లాగా పేరు ఉన్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు అభివృద్ధి పరంగా తీవ్ర అన్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు.తెలంగాణ వచ్చాక గత పదేళ్లలో ఆదివాసీల అభివృద్ధి కోసం అప్పటి గిరిజన సంక్షేమ శాఖ మంత్రులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఆదివాసీల జీవన



విధానంపై అవగాహన లేని వ్యక్తులకు అప్పటి ప్రభుత్వం మంత్రి పదవులు కట్టబెట్టిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇన్చార్జి మంత్రిగా సీతక్క ఆదివాసి గూడాలను అభివృద్ధి చేశారని, ఇప్పటికే గ్రామాల్లో మౌలిక వసతులతో పాటు అంతర్గత రహదారుల నిర్మాణాలు జరిగాయని ఆదివాసి సంఘాల నేతలు తెలిపారు. రాష్ట్రంలో ఆదివాసీలు ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలతో పాటు వారి స్థితిగతులు పూర్తిగా అవగాహన ఉన్న సీతక్కకు గిరిజన సంక్షేమ శాఖ కేటాయిస్తే అడవి బిడ్డల బతుకులు మారుతాయని అన్నారు. సమావేశంలో తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్, అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు పెందోర్ దాది రావ్, ఆదివాసిఆదిలాబాద్ జిల్లా సార్ మేడి మెస్రం దుర్గు, తోటి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మర్సు కొల తిరుపతి, రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగ విషంరావ్, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన పూసం సచిన్, తుడుం దెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కొడప నగేష్, రాజ్ గోండ్ ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షులు మెస్రం శేఖర్, తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోయం జంగు, కూడ్మేత తిరుపతి, ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి సేద్మకి రామారావు, కొలాం సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొడప సోనేరావ్, ప్రధాన్ సంఘం జిల్లా అధ్యక్షులు ఉయక సుదర్శన్,నాయక్ పోడ్ సేవా సంఘం జిల్లా నాయకులు తట్రా అర్జున్, తుడుం దెబ్బ జిల్లా గౌరవ అధ్యక్షులు పద్రం జ్వైంత్ రావ్, కుంరం బాజీ రావ్, పెందోర్ అర్జున్, ఆదివాసీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు గోడం రేణుక, ప్రధాన కార్యదర్శి పెందోర్ పుష్ప రాణి, ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు పెందోర్ సంతోష్, ప్రధాన కార్యదర్శి సలాం వరుణ్,వర్కింగ్ ప్రెసిడెంట్ కనక గణేష్, జై భరత్ జిల్లా అధ్యక్షులు పెందోర్ దీపక్, జైయస్ నాయకులు ఆడ హన్మంత్, ఇంద్రవెల్లి రగల్ జెండ అధ్యక్షులు తొడసం నాగోరావ్,తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు. పుర్కా బాబురావ్, ఆత్రం రవీందర్, కనక ప్రభాకర్,. కొలం సంఘం రాష్ట్ర కోశాధికారి ఆత్రం ముకుంద్ రావ్, ఆదివాసీ నాయకులు లలిత బాయి, వెట్టి మనోజ్, త్రిమూర్తి, కనక హన్ను, పూసం ఈశ్రు, జుగ్నక భరత్, గేడం భరత, శంభు, కనక రాజు, మెస్రం మోతిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 30వ తేదీ వరకు కవ్వాల్ టైగర్ రిజర్వ్ మూసివేత

### కవ్వాల్ టైగర్ రిజర్వ్ ప్రాజెక్టు క్షేత్ర సంచాలకులు, అటవీ సంరక్షణాధికారి ఎస్.శాంతారామ్

**జన్నారం, జూలై 3 (ప్రభాత సమాచారం)**

జాతీయ పులుల సంరక్షణ సంస్థ మార్గదర్శకాల ప్రకారం వ్యాధుల వ్యాప్తిని నియంత్రించడంతో పాటు పులుల సంరక్షణ దిశగా సెప్టెంబర్ 30వ తేదీ వరకు కవ్వాల్ టైగర్ రిజర్వ్ మూసివేయడం జరుగుతుందని కవ్వాల్ టైగర్ రిజర్వ్ ప్రాజెక్టు క్షేత్ర సంచాలకులు, అటవీ సంరక్షణాధికారి ఎస్. శాంతారామ్ ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాకాలంలో పులుల ఆవాసాలు, పర్యావరణ వ్యవస్థ, భద్రతా సమస్యలు, పునరుత్పత్తి, వన్యప్రాణుల సంరక్షణ దృష్ట్యా మూసి వేయడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలంలో అటవీ ప్రాంతంలో ఏర్పడే ఇబ్బందులు, వరద ప్రభావం కారణంగా పర్యాటకులు, అటవీ సిబ్బందికి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. పులులు సహా అనేక వన్యప్రాణుల జాతుల సంతానోత్పత్తికి వర్షాకాలం ముఖ్యమైనదని, కోర్ జోన్ మూసివేత కారణంగా వన్యప్రాణులు పునరుత్పత్తికి, పిల్లలను పోషించుకోవడానికి వీలు ఉంటుందని తెలిపారు. ఇదే సమయంలో దెబ్బతిన్న మౌళిక సదుపాయాలను మరమ్మతు చేయడానికి, రాబోయే పర్యాటక కాలానికి సిద్ధం చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. అక్టోబర్ 1వ తేదీ నుండి తిరిగి ప్రారంభించడం జరుగుతుందని, వన్యప్రాణుల ప్రేమికులు, పర్యాటకులు వన్యప్రాణుల సంరక్షణ కోసంచేపట్టిన మూసివేతకు సహకరించాలన్నారు.




# యూసీఐకి మున్సిపాలిటీ ఎంపిక

### త్వరలో కేంద్ర బృందం పర్యటన - పట్టణాభివృద్ధి ప్రత్యేక ప్రణాళిక

**ఆదిలాబాద్, జూలై 3 (ప్రభాత సమాచారం)**



పట్టణీకరణ వేగవంతమైన నేపథ్యంలో ప్రజల భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయడం, వందశాతం ఆదాయం సమకూర్చుకునేదిశగా కేంద్ర ప్రభుత్వం అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసీఐ) కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. పైలట్ ప్రాజెక్ట్ కింద రాష్ట్రంలోని నాలుగు మున్సి పాలిటీలను ఎంపిక చేయగా ఆదిలాబాద్ మున్సిపాలిటీకి చోటు దక్కింది. దీని అమలుపై మున్సిపల్ అధికారులతో హైదరాబాద్‌లోని టీయూఎఫ్ఎస్ఐడీసీ కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించి పథకం ప్రాధాన్యతను తెలిపారు. పట్టణ స్థితిగతులు, అభివృద్ధి పరంగా చేపట్టాల్సిన చర్యలపై అధ్యయనం చేసేందుకు ఈ నెల 10లోపు కేంద్రబృందం రానుంది. కేంద్ర బృందం క్షేత్రస్థాయి పరిస్థితులను అంచనా వేసి కేంద్రానికి ఇచ్చే నివేదిక ప్రకారం తెలంగాణ పట్టణ ఆర్థిక, మౌలిక వసతుల కల్పన సంస్థ (టీయూఎఫ్ఎస్ఐడీసీ) ద్వారా రుణం రూపంలో పట్టణాభివృద్ధికి రూ.వెయ్యి కోట్లు రానున్నట్లు అధికారులు తెలిపారు. కేంద్ర బృందం పర్యటను విజయవంతం చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు.